# కరీంనగర్ వార్త

ఆదివారం 8, జనవరి 2023 | 16 పేజీలు


## రాజన్నను దర్శించుకున్న ఇనుమడుగు పీఠాధిపతి



2లో...



# టెన్త్ మోడల్ ప్రశ్నాపత్రంపై.. విమర్శలు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** 2023 ఏప్రిల్‌లో 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం పరీక్షల షెడ్యూ ల్‌ను విడుదల చేసింది. ఈ పరీక్షలను 11 పేపర్ల నుండి ఆరు పేపర్లకు కుదించిన సంగతి తెలిసిందే. పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం మోడల్ పేపర్స్‌ను పరీక్షల విభాగం వెబ్‌సైట్‌లో ఉంచారు. మోడల్ పేపర్స్‌ను చూసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. ఛాయిస్ తగ్గించడం, మోడల్ ప్రశ్నాపత్రం కూర్పు పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉత్తీర్ణతా శాతం తగ్గడం ఖాయమని అభిప్రాయపడుతున్నారు.

### ఛాయిస్ పెంచాలంటున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

### ఆందోళన చెందుతున్న విద్యార్థులు

### రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాలి

2 లో..

2020 మార్చిలో రెండు పరీక్షలు పూర్తి అవగానే కరోనా కారణంగా మిగిలిన పరీక్షలు వాయిదా వేశారు. పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఇంటర్నల్ మార్కుల ఆధారంగా విద్యా ర్థులను పాస్ చేశారు. 2020-21 విద్యా సంవత్సరంలో పరీక్షలు నిర్వహించ కుండానే విద్యార్థులను పాస్ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిం చింది. 2021-22 విద్యా సంవత్స రంలో 70 శాతం సిలబస్‌తో 50 శాతం ఛాయిస్ ఇచ్చి పరీక్షలను 2022 మేలో నిర్వహించగా విద్యార్థులు పెద్దగా ఒత్తిడికి గురి కాలేదు.

# హామీలపై బిఆర్ఎస్‌ను నిలదీద్దాం

### హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హుజూరాబాద్, ప్రభాతవార్త:** ఉప ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల ఏమయ్యాయో చెప్పాలని బిఆర్ఎస్‌ను నిలదీయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కార్యకర్తలకు సూచించారు. శనివారం స్థానిక మధువని గార్డెన్స్‌లో బిజెపి బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హుజూరాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలోనే సంచలనాలకు మారుపేరుగా నిలిచిందని, ఈ ప్రాంత నాయకులు ఇతర ప్రాంతాల నాయకులకు మార్గదర్శకులు అయ్యారని అన్నారు. సమస్యల పట్ల బిజెపి నాయకులు స్పందించి బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకులు రాబోయే ఎన్నికల్లో విజయానికి ప్రతీకలుగా నిలవాలన్నారు.

2లో...

జగిత్యాల పట్టణానికి 4,500 డబుల్ బెడ్‌రూమ్

# ఇండ్లు మంజూరు

### జిల్లా కలెక్టర్ జి.రవి



2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా హైదరాబాద్ పట్టణం తరువాత జగిత్యాల పట్టణానికి 4,500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యాయి. వీటిలో 90 శాతం నిర్మాణం పూర్తి అయి రెండు నెలల్లో పంపిణీకి సిద్ధం అయ్యాయని జిల్లా కలెక్టర్ జి.రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ఇండ్లు లేకుండా నివసించే పట్టణ వాసులకు త్వరలో 4,500 ఇండ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## అధికారుల పనితీరుపై మంత్రి కొప్పుల ఈశ్వర్ అసహనం

ఆఫీసుకు వస్తున్నారు తప్పా...

ప్రభుత్వ లక్ష్యం కోసం పనిచేయడం లేదు

నాలుగు సంవత్సరాలు గడిచినా లక్ష్యాలు పూర్తి చేయలేదు

అధికారులు పనితీరు మార్చుకోవాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

2లో...



## రెవెన్యూ భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** రెవెన్యూ సదస్సులో భాగంగా అర్జిదారుల నుండి స్వీకరించిన రెవెన్యూ భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించి, సత్వరం పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.

2లో...



# పదవ తరగతి మోడల్ ప్రశ్నాపత్రంపై సర్వత్రా విమర్శలు

**(మొదటి పేజీ తరువాయి..)**

స్వేచ్ఛగా, నిర్భయంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులు అయ్యారు. ఈ ఏడాది నిర్వహించే పరీక్షల మోడల్ పేపర్స్ చూస్తే విద్యార్థులు అయోమయం చెందడంతో పాటు ఒత్తిడికి గురవుతున్నారు. మోడల్ పేపర్స్‌ను చూస్తే రెండు, మూడు మార్కుల ప్రశ్నలన్నీ రాయాల్సి ఉంటుంది. ఛాయిస్ ఇవ్వలేదు. విద్యార్థులు ఏ ఒక్క ప్రశ్నకు జవాబు రాయకపోయినా మార్కులు కోల్పోవాల్సి వస్తుంది. వ్యాసరూప ప్రశ్నలు సెక్షన్ ప్రకారం కాకుండా గ్రూప్ మాదిరి ఛాయిస్ ఇవ్వడం విద్యార్థులకు ఇబ్బంది కలిగించనుంది. ఒక్క గ్రూప్‌లో రెండు ప్రశ్న ల చొప్పున ఆరు గ్రూప్‌లుగా తయారు చేసి రెండు ప్రశ్నల్లో ఒక్క ప్రశ్నకు సమాధానం రాయాలని నిర్ణయించారు. రెండింటిలో ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం రాయకపోయినా విద్యార్థులు నష్టపోవడం ఖాయం. మూడు గంటల సమయంలో వ్యాసరూప ప్రశ్నలు, రెండు, మూడు మార్కుల ప్రశ్నల జవాబులు రాయాలంటే సమయం సరిపోదంటున్నారు. సైన్స్ సబ్జెక్టును ఒకే రోజు కాకుండా ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒకరోజు, బయాలజీ మరొక రోజు నిర్వహించాలంటున్నారు. మార్పులు చేయకపోతే ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నష్టపోతారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. 2, 3 మార్కుల ప్రశ్నలకు కనీసం 30 శాతం ఛాయిస్ ఇవ్వాలని కోరుతున్నారు. రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహిస్తేనే విద్యార్థుల ఇబ్బందులు తొలగుతాయని చాయిస్ ఇవ్వకపోతే పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు కఠినంగా మారుతాయని తద్వారా ఉత్తీర్ణతా శాతం తగ్గే అవకాశాలు ఉంటాయని ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్ఎస్‌సి బోర్డు అధికారులు పరీక్షా విధానంపై పునరాలోచన చేసి విద్యార్థులు నష్టపోకుండా చూడాలని కోరుతున్నారు. రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాలని ఛాయిస్ పెంచాలని, వ్యాసరూప ప్రశ్నలను కుదించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రభుత్వం ఈ విషయమై పునరాలోచన చేస్తుందని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

# అధికారుల పనితీరుపై మంత్రి కొప్పుల ఈశ్వర్ అసహనం

**మొదటి పేజీ తరువాయి...**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎస్సీ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అధికారుల పనితీరు సక్రమంగా లేదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డాడు. హైదరాబాద్‌లోని డిఎస్ఎస్ భవనంలో శనివారం సాయంత్రం జరిగిన ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు సకాలంలో ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తప్ప మధ్యలో నిలిపి వేయడం ఏమిటని అడిగారు. ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేసినందుకు సహకరించాలి తప్ప, బాధ్యత లేకుండా వ్యవహరించవద్దన్నారు. ఏఏ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వం ప్రారంభించిన పనులు, కమ్యూనిటీ హాల్లో భవన నిర్మాణాలు ఎమ్మెల్యేల దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పూర్తి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందన్నారు. నిధులు లేవన్న సాకుతో పనులు నిలిపివేస్తే ప్రయోజనం ఏమి ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లిన్నట్లయితే వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్లతో సంప్రదిస్తారని మంత్రి చెప్పారు. చిన్న చిన్న పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు దొరకరని స్థానిక సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి లేదా లోకల్ లీడర్ల సహాయంతో పూర్తి చేయాలని సూచించారు. సాంఘీక సంక్షేమ హాస్టల్ పనితీరు పైన మంత్రి సమీక్షించారు. నెలలో ఒకటిరెండు సార్లు హాస్టళ్లను ఆకస్మిక తనిఖీ చేయాలని



ఆదేశించారు. వసతి గృహాల్లో కిచన్, స్టోర్ రూమ్‌లను పరిశీలించాలన్నారు. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు సరైన వసతులు ఉన్నాయా లేదో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, విద్యార్థుల పెండింగ్ స్కాలర్ షిప్‌ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యావైద్య రంగం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు విద్యార్థులకు ప్రయోజనం చేకూరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమవేశంలో ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహూల్ బొజ్జ అడిషనల్ కమిషనర్ ఉమాదేవి, స్పెషల్ సెక్రటరీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణానికి 4,500 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు

**మొదటి పేజీ తరువాయి...**

ఇందులో భాగంగా గత 3 సంవత్సరాలుగా ఇండ్లు లేని పేదల ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఇప్పటి వరకు ఇండ్లు లేకుండా ధరఖాస్తులు చేసుకొని పేద వారు రేపటి వరకు జనవరి 8వ తేది వరకు ఈ సేవా కేంద్రంలో ధరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ధరఖాస్తులు పరిగణించబడవని, జిల్లాలో వివిధ అధికారులకు అందించిన ధరఖాస్తులు పరిగణించబడవని, కేవలం మీ సేవ కేంద్రాల ద్వారా చేసిన ధరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ధరఖాస్తు అనంతరం లబ్దిదారులు ధరఖాస్తు చేసుకున్న వార్డుల వారీగా విభజించి జిల్లా అధికారుల బృందంతో పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ పరిశీలన అనంతరం అర్హత కలిగిన అభ్యర్థుల జాబితా రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# రెవెన్యూ భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**మొదటి పేజీ తరువాయి...**

శనివారం ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ ఆవరణలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామస్తులు ఇట్టి అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జీదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో భాగంగా గ్రామంలో 52 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అందులో 16 దరఖాస్తులు అప్పటికప్పుడే ఆన్‌లైన్‌లో అప్రూవ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగతా దరఖాస్తులకు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని కంపోస్ట్ షెడ్‌ను క్షేత్ర స్థాయిలో సందర్శించి, కంపోస్ట్ షెడ్ నిర్వహణ తీరును పరిశీలించారు. కంపోస్ట్ షెడ్‌లో నిల్వ ఉంచిన తడి చెత్త, పొడి చెత్త వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇంటి వద్దనే తప్పనిసరిగా తడి, పొడి చెత్తను వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తదనంతరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చేపడుతున్న మౌళిక వసతుల కల్పన, సదుపాయాల తీరును పరిశీలించారు. కిచెన్ షెడ్ పూర్తయిందని, అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు, టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేసేలా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న ఇనుమడుగు పీఠాధిపతి

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని శనివారం రోజున ఇనుమడుగు పీఠాధాపతి శ్రీ సత్యానంద ఆశ్రమము శ్రీశ్రీశ్రీ హరి స్వాములవారు దర్శించుకున్నారు. ముందుగా స్వామివారి ఆలయంలో వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అద్దాల మండపంలో అర్చకులు, వేదమంత్రాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ స్థానాచార్యులు అప్పాలభీమాశంకర్ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు అలీ శంకర్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్స్పెక్టర్ సంకెపల్లి పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# హామీలపై బిఆర్ఎస్‌ను నిలదీద్దాం

**మొదటి పేజీ తరువాయి...**

**- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

ఏ రాజకీయ పార్టీకి లేనటువంటి సంస్థాగత నిర్మాణం బిజెపి ఉందని అన్నారు. గ్రామాల్లో ఇప్పటికి భూసమస్యలు తీరడం లేదని ధరణి వల్ల ఇంకా జటిలమయ్యాయని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల ఆడబిడ్డల ఆర్తనాదాలు పెరిగిపోయాయని, డబుల్ బెడ్ రూములు ఇవ్వక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేవలం ప్రచారం చేసుకుంటూ వెళ్తే విజయం రాదని ప్రజా సమస్యలపై పోరాడితేనే విజయం లభిస్తుందని, ఆ దిశలో కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు జరగడం లేదని, కౌలు రైతుల సమస్యలపై ఇప్పటికి ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. కేవలం రైతుబంధు ఇచ్చి మిగితా పనులు అన్ని నిలిపివేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన రాష్ట్రంలో అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కక్ష కట్టిందని అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా మహిళలకు ఇవాల్సిన వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. దళిత బంధు పథకం కింద ఉద్యోగస్తులకు, లక్షలాది రూపాయలు సంపాదించే వారికి ఇవ్వడం ఏమిటని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో దళిత బంధు ఇవ్వాలంటే 40 సంవత్సరాలు అవుతుందని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జిల్లా కార్యదర్శులు బింగి కరుణాకర్, నరసింహారాజు, జిల్లా కార్యాలయ కార్యదర్శి మాడ్గుల ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధులు మాసాడి ముత్యంరావు, జెల్ల సుధాకర్, తుమ్మ శోభన్, అసెంబ్లీ కో-కన్వీనర్ మాట్ల రమేష్, హుజూరాబాద్ బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు గంగిశెట్టి రాజు, రాముల కుమార్, జీడి మల్లేష్, సంపెల్లి సంపత్‌రావు, రామిడి ఆదిరెడ్డి, కట్కూరి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏఐటీయూసీ పోరాటం-ముస్కే

రామగిరి, జనవరి07, ప్రభాతవార్త



సింగరేణి సంస్థలోని కార్మికుల్లో నెలకొంటున్న వివిధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయడమే ఏఐటీయూసీ ముందుకెళ్తుందని కేంద్ర కార్యదర్శి ముస్కే సమ్మయ్య శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఏఎల్‌పి గనిపై ఫిట్ సెక్రటరీ రవికుమార్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈమీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గోన్న కేంద్ర కార్యదర్శి ముస్కే సమ్మయ్య మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కా రించడమే లక్ష్యంగా ఏఐటీయూసీ నిరంత రంగా పని చేస్తూ ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా కార్మికులకు మెరుగైన వేజ్‌బోర్డు అమలు కూడా ముఖ్య పాత్రను పోషింస్తోంద న్నారు. కేంద్ర, రాష్ట్రలా ప్రభుత్వాలు రెండూ సింగరేణిని ప్రైయివేటీకరించాలని సింగరేణి దోపిడికి పాల్పోడుతున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థను ప్రైయివేట్ పరం కాకుండా కాపాడటంతో పాటు, కార్మికుల సమస్యలను పరిష్కా రించడమే లక్ష్యంగా నిరంతరంగా పోరాటం చేయడంకు ఏఐటీయూసీ వెను కడుగు వేసేది లేదన్నారు. ఈకార్య క్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, జూపాక రాం చందర్, బ్రాంచ్ ఉపాధ్యాక్షులు సమ్మయ్య, సెక్రటరీ గంగాధర్, ఓసిపి2 ఫిట్ సెక్రటరీ ఎంఆర్సీ రెడ్డి (మందల రాంచంద్రారెడ్డి) కిరణ్, నర్సింగరావు, మెరుగు రాజయ్య, రమణయ్య, మొండయ్య, మోహన్‌రావు, తది తరులు కార్మికులు అధిక సంఖ్యలోఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఈనెల 9న సిపిఐ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం

మంథని రూరల్ - ప్రభాతవార్త

సిపిఐ మంథని నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం ఈనెల 9న మంథని పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా నాయకుడు పుప్పాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేని శంకర్, జిల్లా కార్యదర్శి సదానందం, గౌతమ్‌గోవర్ధన్ తదితరులు పాల్గొంటారని ఈ సమావేశాన్ని కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆర్జీ 1లో మంచినీటి సమస్యను పరిష్కరించండి

### - జిఎంకు వినతి అందించిన టిబిజికెఎస్ నేతలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గత కొన్ని రోజులుగా సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని కార్మిక క్వార్టర్లకు రంగు మారిన నీరు సరఫరా అవుతున్న క్రమంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని జిఎం కల్వల నారా యణకు శనివారం టిబి జికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గంగ్ర దామోదర్ రావు వినతి పత్రం అందజేసి కోరారు. శుద్ధమైన నీటిని సరఫరా చేసేంత వరకు కార్మిక క్వార్టర్లకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మంచినీటిని సరఫరా చేసి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా జిఎంకు వారు విజ్ఞప్తి చేశారు. వినతి అందించిన వారిలో జిఎం కమిటీ సభ్యులు పుట్ట రమేష్, వడ్డెపల్లి శంకర్, జనగామ శ్రీనివాస్ గౌడ్, మండ రమేష్, దూట శేషగిరి తదితరులున్నారు.

## మల్లిఖార్జున్ ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిని ఆరెస్ట్ చేయాలి

### -ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

నిజామాబాద్ జిల్లా కోటగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌పై దాడి చేసిన విధులను ఆటంకం కల్గించిన, పాఠశాలలో చొరబడిన వారిని వెంటనే ఆరెస్ట్ చేసి శిక్షించాలని ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్యలు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ స్వేచ్ఛగా పాటలు చెప్పగలిగే వాతావరణం లేకుండా పోతున్నదని, తెలుగు ఉపాధ్యాయులు మల్లిఖార్జున్ విద్యార్థులకు దేవుడు లేడు అని పాఠం చెబుతున్నాడని, అబుతా కల్పనలు సృష్టించుకుని ఉపాధ్యాయుడిని ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్ళి బొట్టు పెట్టి క్షమాపణలు చెప్పించడం ద్వారా తీవ్రంగా అవమానించారు. ఇటువంటి అనాగరికత చర్యను పోలీసులు అడ్డుకోకపోగా అరాచక శక్తులకు ఒత్తాసు పలకడం విచారకరమని, రాజ్యాంగంలో 51ఏ ఆర్టికల్ ద్వారా సంక్రమించిన సైన్ టిపిక్ టెంపర్ గురించి పాఠ్యాంశంలో బోధించాలంటేనే ఉపాధ్యాయులు భయపడే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. విద్యావ్యవస్థలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని కోరారు.

## ధర్మపురి అర్వింద్ అన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ధర్మపురి అర్వింద్ అన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోకి సాతారాంకు చెందిన కుర్మా శిరీషకు రూ.20వేలు, మండల కేంద్రానికి చెందిన పడాల గంగారాజంకు రూ.20వేలు, మండలంలోని ఓబులాపూర్‌కు చెందిన సిరా రాజరాంకు రూ.20వేల నిధుల చెక్కులు శనివారం నిజామాబాద్‌లోని ఎంపి కార్యాలయంలో ఎంపి అర్వింద్ సహాయ కార్యదర్శి నారాయణ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, నాయకులు కుర్మా రాజరెడ్డి, కుర్మా లక్ష్మి, కావ్య, సాతారాం ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుయ్యి శ్రీశైల మల్లేస్‌లు పాల్గొన్నారు.

## భగవితి పాఠశాల సాహిత్య అకాడమి విజయోత్సవ సభ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



స్థానిక భగవతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గుల్జాల్ ఆకుపచ్చని కవితలు అనువాద రచనకుగాను కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహిత వారాల ఆనంద్ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంయుక్త పాలనాధికారి శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో కూడా వారాల ఆనంద్ కవితల ద్వారా ప్రేరణతో సృజన శక్తి రావాలని, విద్యార్థులు సైతం కవితలు రాయడం మొదలు పెట్టాలని తెలియజేశారు. ప్రతి మనిషి బలహీనతను అధిగమించి తనలోని బలాన్ని గుర్తించి ముందుకు సాగాలని, విద్యార్థులు కూడా రచనలు చేయవచ్చని తెలిపారు. అధ్యయనంతో సృజనాత్మకత పెరుగుతుందని, జీవితం ఉన్నతంగా ఉండాలన్నారు. అనంతరం పాఠశాల చైర్మన్ రమణారావు మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులు తమలోని రచనాశక్తి వెలికి తీయాలని సూచించారు. భగవతి ఆర్వీన్ ట్రీ విద్యా సంస్థల తరుపున వారాల ఆనంద్, సంయుక్త పాలనాధికారి శ్యామ్‌ప్రసాద్‌లాల్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠ్య పుస్తక రచయిత గాజుల రవీందర్, ప్రముఖ రచయిత గంగ్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు అలవాటుపడి యువత భవిష్యత్తు పాడు చేసుకోవద్దు

### -మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత భవిష్యత్తు పాడు చేసుకోవద్దని మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణం లో విచ్చలవిడిగా గంజాయి సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 2వ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య డిఎస్పి రవీంధర్‌రెడ్డికి శనివారం ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ మేరకు యామ రాజయ్య మాట్లాడుతూ విచ్చలవిడిగా గంజాయి లభించడంతో యువకులు గంజాయి తీసుకుంటూ మత్తులో ఉంటూ చదువును ఆశ్రద్ధ చేస్తూ దొంగతనాలకు, గొడవలకు అలవాటు పడుతూ అనారోగ్యానికి గురవుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారాని తెలిపారు. ఇంట్లో వాళ్ల డబ్బులు ఇవ్వమని ఇబ్బంది పెట్టడమే కాకుండా ఇంట్లో నుండి డబ్బులు దొంగతనం చేస్తూ గంజాయి విక్రయానికి వినియోగిస్తున్నారాని దీనివల్ల కొన్ని కుటుంబాలు రోడ్డుపాలయ్యాయని ఇట్టి విషయమై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతూ మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీస్ స్టేషన్-2ను ప్రారంభించాలని కోరగా... స్పందించిన డిఎస్పి మాట్లాడుతూ గంజాయి అమ్మినా, కొనుగోలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు గస్తి ముమ్మరం చేసి అనుమానితులకు కౌన్సిలింగ్ చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## యూనివర్సిటి సెక్యూరిటి అఫీసర్‌కు సన్మానం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



యూనివర్సిటి సెక్యూరిటి అఫీసర్ దాడి సాగర్ (మాజీ ఆర్మీ)ని శాతవాహన యూనివర్సిటి ఉపకులపతి ఆచార్య మల్లేష్ సంకసాల సన్మానించారు. ఈ సందర్భంగా యూనివర్సిటి ఉపకులపతి ఆచార్య మల్లేష్ శిక్షణలో 56 మంది విద్యార్థులు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యారని ఆయన తెలిపారు. దేహ దారుఢ్య పరీక్షలకు అసరమైన వ్యాయామ ప్రక్రియలపై శిక్షణ ఇచ్చి విద్యార్థులు అర్హత సాధించేందుకు కారణమయ్యారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని, లైబ్రరీ సదుపాయాలను ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించి శాతవాహన యూనివర్సిటిని ముందు వరుసలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో హస్టల్ వార్డెన్ డాక్టర్ యశ్వంతరావు, వ్యాయామాధికారి విజయ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



వీరాంజనేయ హమాలీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక లక్ష్మినగర్ రీగల్ షూమార్ట్ వద్ద శనివారం హమాలీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం హమాలీ కార్మికులకు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు క్యాలెండర్లను పంపిణీ చేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఈ క్యాలెండర్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్ము కుమారస్వామి, బడిపల్లి మహేందర్, పున్నం కిషన్, తన్నూరు శ్రీనివాస్, మల్లెత్తుల లక్ష్మణ్ తదితరులున్నారు.

## ముత్యంపేటలో స్మారక క్రికెట్ టోర్నమెంట్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని ముత్యంపేట గ్రామంలో గల్లీబాయ్స్ ఆధ్వర్యంలో మర్రిపెల్లి రేవంత్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి గౌరు నాగేష్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతల రమేష్, బొల్లం రఘు, నాగరాజు, తేలు సాయి, ప్రతాప్, తెడ్డు రంజిత్, ప్రతాప్, శివ, సుధీర్‌లు పాల్గొన్నారు.

# స్థానికులకే ట్రాన్స్‌పోర్టు లారీల్లో అవకాశం కల్పించాలి

*రామగిరి, జనవరి07, ప్రభాతవార్త*

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపిఎలోని బొగ్గు ట్రాన్స్‌పోర్టులలో స్థానికులకే (భూని ర్వాసితల) వారికే ప్రాధాన్యంను కల్పించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ శనివారం సింగరేణి జీయంలకు సూచించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 వీస్తరణ సమస్యల పరిష్కారంలో భాగంగా గౌతమి గెస్ట్ హౌజ్‌లో మంథని ఆర్డిఓ వీరబ్రమ్మయ్య, ఆర్జీ2,3 జీయంలతో సమావేశంను నిర్వహించారు. ఈసమావేశంలో ఆర్జీ3 ఏరియా వీస్తరణలో భాగంగా వివిధ గ్రామాల్లోని వ్యవసాయ భూముల సేకరణ సమయంలో సంస్థ ప్రభావిత



గ్రామాల వారికి ఇచ్చిన హామీ గ్రామస్తులకు ఉపాధి కల్పనలో ముందుటామని ఇచ్చారని గుర్తు చేశారు. అందులో భాగంగా ఆర్జీ3,ఏపిఎలోని బొగ్గు ట్రాన్స్‌పోర్టుల్లో స్థానికుల వారికి చెందిన ట్రాన్స్‌పోర్టు లారీలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. లేని యడల తదితర ప్రభావిత గ్రామాల వారు ఇతర ప్రాంతాల్లోని లారీలను తిరగనివ్వమన్నారు. అదే విధంగా సంస్థ వీస్తరణలో వ్యవసాయ భూముల్లో ముందుకెళ్లదని హెచ్చా రించారు. ఈసందర్భంగా ఆయా జీయంలు ఆర్జీ3 టీవి రావు, ఆర్జీ2 మనోహర్‌లు సమస్య లను పరిష్క రించే దిశగా ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కా రింస్తా మన్నారు. ఈకార్యక్రమంలో రామగిరి తాహసీల్దార్ రాంమోహన్, రామగిరి బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణగౌడ్, దాసరి రాజలింగు, తదితరులున్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు రాజు

*మంథని - ప్రభాతవార్త*



భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకుడు మంథని మండల అధ్యక్షుడు వేల్పుల రాజు శనివారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. మంథని మండలంలో బిజెపి పార్టీని గ్రామస్తాయి నుండి కమిటీలువేసి పార్టీని ముందుకు తీసుకవచ్చిన వేలు ్పల రాజు గత కొంత కాలంగా మంథని ప్రాంతంలోని పార్టీ నాయకుల వ్యవహార శైలీ నచ్చకపోవటంతో దూరంగా ఉన్న రాజు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో రాజు కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్కర్తగా పనిచేశారు. రాజు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరటం తనకు సంతోషంగా ఉందని ఎమ్మెలే ్య శ్రీధర్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మంథని మాజీ వార్డు సభ్యుడు లైశెట్టి రాజు, ఎస్సీ సెల్ మండల అద్యక్షుడు మంథని రాకేశ్, సోషల్‌మీడియా నియోకవర్గం ఇంఛార్జీ ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



ఇంగ్లీష్ లాంగ్వేజీ టీచర్ ్స అసోసియేషన్ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండల స్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. పోటీల్లో విజేతులగా నిలిచిన వారికి మండల విద్యాధికారి పల్లెపాటి సంపత్ రావు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, కన్వీనర్ రమేష్, కో కన్వీనర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రావు, సుధాకర్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లింపు

*పాలకుర్తి, ప్రభాతవార్త.*



బసంతనగర్‌లోని కేశోరాం సిమెంట్ కర్మాగారంలో ప్రమాదశాత్తు మృతి చెందిన రడం పరుశరాములు గౌడ్ కుటుంబానికి యాజమాన్యం 18లక్షల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించేందుకు అంగీకరించింది. శుక్రవారం అర్ధరాత్రి వరకు జరిగిన చర్చల్లో ఈ ఒప్పందం కుదిరింది. యూనియన్ అధ్యక్షుడు సూర సమ్మయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ యాజమాన్యంతో చర్చలు జరిపి ఈ మేరకు ఒప్పందాన్ని ఖరారు చేశారు. 18లక్షల రూపాయల నష్టపరిహారంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, దహన సంస్కారాలకు 25వేల రూపాయలు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించింది. యూనియన్ అధ్యక్షుడు సూర సమ్మయ్య, మక్కాన్‌సింగ్ చర్చలను జరిపి ఈ ఒప్పందాన్ని ఖరారు చేశారు.

## అభివృద్ధిపై జిఎంను కలిసిన కార్పొరేటర్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

12వ డివిజన్‌లో అభివృద్ధి సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వాల నారాయణను కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా 5వ ఇంకల్యాఇన్ ఏరియాలో సింగరేణి ద్వారా ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణం, బస్టాఫ్, సీనియర్ సిటిజన్ హాల్, ప్లాంటేషన్‌కు సంబంధించిన పలు అభివృద్ధి పనులను చేపట్టాలని జిఎంను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి అధికారుల బృందా ద్వారా వారు సూచించిన నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిఎం ఆదేశాలతో ఎన్విరాన్‌మెంట్, పర్సనల్, ఫారెస్ట్ అధికారుల బృందం ద్వారా పరిశీలన చేసినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ అండ్ ఇన్‌ఛార్జి సెక్యూరిటీ అధికారి ఆంజనేయప్రసాద్, పర్సనల్ డిజిఎం సిహెచ్.లక్ష్మినారాయణ, ఫారెస్ట్ అధికారి అభిలాష్, డివైఎస్ఎసి వసంత్ కుమార్, యుగేంధర్ రెడ్డి తదితరులున్నారు.

## ట్రాన్స్‌పోర్టు లారీల్లో స్థానికులకే అవకాశం ఇవ్వాలి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



బొగ్గు ్రటాన్స్‌పోర్టు లారీల్లో స్థానికులకే అవకాశం కల్పించాలని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. శనివారం ఆర్జీ3 జిఎంలు,ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ భూసేకరణ సమయంలో స్థానికకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సింగరేణి యాజ మాన్యం హామి ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. లారీల్లో స్థానికులకే అవకాశాలు ఇచ్చే విధంగా జిఎంలు సహాకరించాలన్నారు.లేనిపక్షంలో ఇతర ప్రాంతాల లారీలను మంథని ప్రాంతంలోకి రానీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీరబ్రహ్మాచారి, తాహసీల్దార్ రామ్మోహాన్, జిఎంలు ఐత మనోహార్,తన్నీరు వెంకటేశ్వ ర్‌రావు, నాయకులు పూదరి సత్యనారాయణగౌడ్, సర్పంచ్‌ల ఫోరం అద య్క్షుడు కనవేన శ్రీనివాస్, బుర్ర ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాషాయ జెండా ఎగిరేసేలా పని చేయాలి

**- బిజెపి రామగుండం ప్రబారి ఆరుముళ్ల పోచం**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



తెలంగాణలో కాషాయ జెండాను ఎగిరేసేలా కార్యకర్తలు పని చేయాలని బిజెపి రామగుండం నియోజక వర్గ ప్రబారి ఆరుముళ్ల పోచం పిలుపునిచ్చారు. బిజెపి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన అక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన బిజెపి రామగుండం నియోజక వర్గ బూత్ స్థాయి సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఎన్టీపీసీలోని లక్ష్మినర్సింహ గార్డెన్‌లో నిర్వహించి ఈ కార్యక్రమానికి ఆరుముళ్ల పోచం ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం భారత మాత, దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి, అనంతరం జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ పూర్తి ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తూ, బంగారు తెలంగాణ ఆశ చూపుతూ తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకుంటున్నాడని అన్నారు. ప్రజలకు తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని, కేంద్రంలో మోడీ సర్కారు చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ పార్టీని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు బల్మూరి వనిత, అమరేందర్ రావు, సొమారపు లావణ్య అరుణ్ కుమార్, క్యాతం వెంకట రమణ, పెద్దపల్లి రవీందర్, రాచకొండ కోటేశ్వర్లు, మంచికట్ల బిక్షపతి, కోదాటి ప్రవీణ్, వడ్డెపల్లి రామచంద్ర, గాండ్ల ధర్మపురి తదితరులున్నారు.

## కృత్రిమ గర్భధారణతో మేలైన పశు సంపద

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



పశువుల్లో కృత్రిమ గర్భధారణతో మేలైన పశుసంపద ఉత్పత్తి అవు తుందని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. నరేందర్ తెలిపారు. మండలం లోని మహాత్మ నగర్, బాలయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధీలో పాడి పశువుల పునరుత్పత్తి, గర్భకోశ వ్యాధుల నివారణకు చికిత్స, మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మందుల పంపిణీ చేశారు. మహాత్మనగర్‌లో ఎంపిపి కేతిరెడ్డి వనిత, సర్పంచ్ జక్కని శ్రీవాణి, బాలయ్యపల్లిలో సర్పంచ్ దుర్గం గణేమ్మ, ఎంపిటిసి కవ్వంపల్లి పద్మ శిబిరాలను ప్రారంభించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. నరేందర్, సహాయ సంచాలకులు డాక్టర్ జయరాములు మాట్లాడుతూ.... రైతులు వ్యవసాయంతో పాటు పశు పోషణపై దృష్టి పెట్టాలని అన్నారు. పశువులు వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పశువులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు సంవర్ధక శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ లింగారెడ్డి, జి. విజయ కుమారి శర్మ, ఎస్‌పి రెడ్డి, విశ్రాంత సంయుక్త సంచాల కులు, సహాయ సంచాలకులు డా. పశువైద్యాధికారులు డా. రాజిరెడ్డి, డా. సాయి, చైతన్య, డా. విద్య, కోటీశ్వరి పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా దొడ్డే కుమారస్వామి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

దళిత జర్నలిస్ట్ ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా దొడ్డే కుమారస్వామి ఎన్నికయ్యారు. దళిత జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ అధ్యక్షతన ఆన్‌లైన్ ద్వారా కరీంనగర్ జిల్లా నూతన అధ్యక్షులుగా దొడ్డే కుమారస్వామి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దళిత జర్నలిస్ట్‌ల ఫోరం కుటుంబ సభ్యులందరూ కలిసికట్టుగా ఐక్యమంతంగా ముందుకు వెళ్ళాలని సూచించారు. దళిత జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైనా దళిత జర్నలిస్ట్‌ల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దొడ్డే కుమారస్వామి అన్నారు. నా నియమకానికి సహకరించిన దళిత జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

జగిత్యాల వార్త

# ఓపెన్ స్కూల్ 10వ, ఇంటర్ తరగతుల్లో ప్రవేశానికి గడువు పెంచిన ప్రభుత్వం

## ఆర్‌యుపిపిటి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్

జగిత్యాల,ప్రభాతవార్త :

ఓపెన్ స్కూల్ పదవ,ఇంటర్ తరగతుల్లో 2022-23 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి ఈనెల 09 నుండి 13 వరకు ఐదు రోజులు స్పెషల్ అడ్మిషన్ గడువు పెంచుతూ రాష్ట్ర ఓపెన్ డైరెక్టర్ ఆర్‌సి.నంబర్ 903/బి1/టాస్/2022 తేది 13-01-2023 ద్వారా శనివారం ఉత్తర్వులు జారీ చేశారని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వ రలు తెలిపారు. ఓపెన్ తరగతిలో అడ్మిషన్లు పొందాలంటే ఏదైనా తరగతి చదివిన టిసి బదిలీ సర్టిఫికేట్, తహశీల్దార్‌చే జారీ చేయ బడిన కుల దృవీకరణ పత్రం,పుట్టిన తేది సర్టిఫికేట్,ఆధార్ కార్డు,రెండు



పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,అవసరమని,ఓపెన్ ఇండర్ అడ్మిషన్‌కై పదవ తరగతి మార్కుల మెమో,కుల దృవీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టు ఫోటోలు, ఆధార్ కార్డు అవస రమని వారు వివ రించారు. జిల్లా,మండల కేంద్రాలలో గల ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్,ఆన్ లైన్,మీ సేవా కేంద్రాల ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చుని,మరిన్ని వివరాలకు సమీప స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్‌లను సంప్రదించాలని వారు సూచించారు.

# గౌతమేశ్వర దేవాలయం మాజీ చైర్మన్‌కు కాంగ్రెస్ నాయకుల ఘనంగా నివాళులు

మంథని - ప్రభాతవార్త

మంథని గౌతమేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్



నాయకుడు బయ్య శంకర్ సేవలు కాంగ్రెస్ పార్టీ మరువదని ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్ అన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శనివారం బయ్యశంకర్ ద్వాదశదినకర్మ సందర్బంగా మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బయ్యశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని అ అలాంటి వ్యక్తి ఆకస్మికంగా మృతిచెందటం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆయన అన్నారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ఆయన భగవంతున్ని వేడుకున్నాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌని ్సలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, ఎస్సీ సెల్ డివిజన్ అద్యక్షుడు మంతని సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, బిసిసెల్ అధ్యక్షుడు భండారి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రాంరాజశేఖర్,ముస్కుల కరుణ సురేందర్‌రెడ్డి,చంద్రు రాజమల్లు,దొరగోర్ల శ్రీనివాస్‌యాదవ్, బూడిద శంకర్, బండ కిశోర్‌రెడ్డి, నరెడ్ల కిరణ్,మంథని శ్రీనివాస్, నాగుల రాజయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్టా ఆధ్వర్యంలో ఆంగ్ల ప్రతిభా పోటీలు

బుగ్గారం,ప్రభాతవార్త :



ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) తెలంగాణ ఆధ్వర్యంలో బుగ్గారం మండల స్థాయిలో స్పెల్ విజర్డ్,స్టోరీ టెల్లింగ్ పోటీలను శనివారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ పోటీల్లో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బాల గంగాధర్ ప్రారంభించారు.ఈ పోటీల్లో స్టోరీ టెల్లింగ్ విభాగంలో మద్దునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎ.లక్ష్మిప్రసన్న మొదటి స్థానం,గోపులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎం.నవ్య రెండవ స్థానంలో నిలిచారు.స్పెల్ విజర్డ్ విభాగంలో గోపులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎం.నవ్య మొదటి స్థానం,శెకల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సిఎచ్.రూపేష్ రెండవ స్థానంలో నిలిచారు.ఈ పోటీల్లో పాల్గొంటారని ఎల్టా మండల కన్వీనర్ రత్నం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఆర్‌పి పురుషోత్తం,ఉపాధ్యాయులు బైరం హరికిరణ్,అశోక్, తిరుపతి, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో బొంతల గంగాధర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.వారి వెంట గొడిశెల బాలు గౌడ్,ఆకుల వెంకట్‌రెడ్డి,ఎన్నాం సుదర్శన్,క్యాతం రాజిరెడ్డి,పాథం రవి,గ్రామ యువకులు,నాయకులు పాల్గొన్నారు.

# మాల ఉద్యోగుల ఆత్మీయసమ్మేళన సదస్సును విజయవంతం చేయండి

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఈనెల 8న పెద్దపల్లిలో జరుగు తెలంగాణ మాల ఉదో ్యగుల సమ్మేళనాన్ని ప్రతి ఒక్క మాల ఉద్యోగి విజయవంతం చేయాలని మాల ఉద్యోగులు కోరారు. శనివారం మంథనిలో మాల ఉద్యోగుల ఈమేరకు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి డిగంబర్ కాంబ్లే, లింబాద్రి, ప్రముఖ గాయకుడు ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న హాజరుకానున్నారని వారు తెలిపారు. మంథని నియోజకవర్గంలోని మాల ఉద్యోగ సోదరుల అందరు తప్పనిసరిగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నూకల శంకర్, భోగె చంద్రశేఖర్,ఎరుకల వెంకటి, గువ్వల తిరుపతి, నూకల బానయ్య, జంజర్ల రాజు, ఆర్ల బాపు, ఎరుకల రమేశ్, అప్పల మల్లేశ్, నక్క శంకర్, రాదారపు శంకర్, ఆర్ల సందీప్, జి. సురేశ్, ఆర్ల జానీ, దాసరి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సేవాదళం క్యాలెండర్స్ అందజేత

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాలతో రూపొందించిన



నూతన క్యాలెండర్‌ను పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి,గంగారం,ఊషణపల్లి,లక్ష్మీపురం,పందిళ్ళ,పెద్దంపేట్,రాజంపేట,మ డిపల్లి,తదితర గ్రామాలలో బొద్దుల లక్ష్మణ్ సూచన మేరకు కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకన్న పటేల్ ఆధ్వర్యంలో క్యాలెండర్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకన్న పటేల్ మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఇంకా అనుక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య,కేసీఆర్ సేవాదళం యూత్ అధ్యక్షులు బొద్దుల సాయినాథ్,సందీప్,శశి పాల్గొన్నారు.

# పాలకుర్తి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సునీత

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి తహశీల్దార్‌గా జేరిపోతుల సునీత శనివారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్నటువంటి వరంధన్ బదిలీ కావడంతో సునీత పాలకుర్తి తహశీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సమస్యల పరిష్కారం కోసం అందుబాటులో ఉంటామని, ఇలాంటి ఇబ్బందులు ఉన్న తమను నేరుగా సంప్రదించవచ్చునని తహవీల్దార్ జేరిపోతుల సునీత పేర్కొన్నారు. కాగా సునీత బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆమెను అభినందించారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశ గడువు పొడిగింపు

జగిత్యాల,ప్రభాతవార్త :

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ అడ్మిషన్స్ గడువు పొడిగించారని రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ పత్రిక ముఖంగా తెలియజేశారు.ఈనెల 9వ తేది నుండి 13వ తేది వరకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అడ్మిషన్స్ చేసుకోగలరు.ఇట్టి అవకాశాన్ని అర్హులైన వారందరూ ఉపయోగించుకొని ఏఐ.కోఆర్డినేటర్ తపోవన్ హైస్కూల్ జగిత్యాల అనుమల్ల శ్యామ్ తెలియజేశారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9849266786,9849878241.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్పీకర్ సిస్టమ్‌ను అందించిన అరుణ హాస్పిటల్స్ అధినేత ఎల్లా శ్రీనివాస్ రెడ్డి

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు,అరుణ హాస్పిటల్స్ అధినేత డా.ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డిచే విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా రూ.20 వేల విలువగల అహూజ బ్లూటూత్ స్పీకర్ సిస్టమును కళాశాలకు అందించారు.వారి యొక్క విద్యాభిమానికి దాతృత్వానికి కళాశాల తరపున మన:పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,అద్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ఫుడ్ లైసెన్స్ జారీ మేళ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



వర్తక సంఘ భవనంలో శనివారం ఫుడ్ లైసెన్సు జారీమేళా వర్తక సంఘం ఆధ్వ ర్యంలో నిర్వ హించారు. ఫుడ్ సేప్టి జిల్లా అధికారులు బాపూజి వెను వెంటనే సంబంధిత పత్రంలను పరిశీలించి లైసెన్సు జారీ చేయడం జరిగింది.సంవత్సరమునకు 12 లక్షలకు పైగా టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు సంవత్సరమునకు 2000 రూపాయల రుసుము చెల్లించగా,సూపర్ మార్కెట్ ప్యాకింగ్ చేయువారు సంవత్సరమునకు 3000,రైస్ మిల్లర్స్ సంవత్సరమును 5000 రూపాయలు ప్రభుత్వ రుసుము చెల్లించి ఇట్టి లైసెన్సును వెంటనే పొందడం జరిగింది.తిను బండారాలు క్రయ విక్రయాలు జరిపే వ్యాపార సంస్థ ప్రాంగణంలో ఖచ్చితంగా ఫుడ్ సేప్టి లైసెన్సును ప్రతి ఒక్కరు నిబంధనల ప్రకారం కలిగి ఉండాలి.ఇదే సమయంలో గతంలో లైసెన్సు పొందియుండి గడువు ముగిసిన వారు కూడా రెన్యూవల్ చేసుకున్న ఈ సదస్సులో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ సహాయ కార్యదర్శి బోయినపల్లి ప్రశాంత్‌రావు,పాల్గొనగా ఫుడ్ డెసిగ్నేటరీ ఆఫీసర్ బాపూజీ,వారి సిబ్బంది పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ సర్కారు

**- ప్రతీ రైతు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి**
**- వ్యవసాయ శాఖ సమావేశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
**- రైతు అవగాహన సదస్సులో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

ముత్తారం, ప్రభాతవార్త.

వ్యవసాయ సంఘానికి తెలంగాణ సర్కారు పెద్దపీట వేస్తుందని, రైతులు అన్ని రంగాల్లో ముందుండే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో శనివారం కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వారి ఆధ్వర్యంలో గ్రామంలో మిరప పంటలపై రైతులకు అవగాహన



సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడారు. ప్రతీ రైతు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, పంటలను పద్ధతి ప్రకారం వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు చేసినట్లయితే అధిక లాభాల పొందవచ్చని సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సమావేశాలను రైతులు సద్వినియోగం చేసుకొని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన విధంగా పంటలను వేసినట్లయితే అధిక లాభాలు పొందవచ్చని రైతులకు సూచించారు. రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా గ్రామాలను దత్తత తీసుకొని పంటల సాగు విధానంపై రైతుల్లో అవగాహన పెంపొందించడం చాలా అభి నంద నీయమని అన్నారు. సీతంపేట, ఖమ్మంపల్లి, ముత్తారం గ్రామాల్లో మిర్చి, పత్తి, అరటి సాగు చేసే రైతులు ఎక్కువగా ఉన్నారని, అంతేగాకుండా రైతులు ఒకే పంటను వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అలవరుచుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో రైతులకు రైతు వేదికలను నిర్మించి అనేక విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, ఎఓ చిందం శ్రీకాంత్, ఎఇఓ మౌనిక, సర్పంచ్ పులిపాక నగేష్, నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్ రావు, మేడగోని సతీష్, ఎంపిటిసి అల్లం తిరుపతి, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, నాయకులు కస్తూరి ఓదెలు, కూరాకుల ఓదెలు, మల్లేష్, రావుల కుమార్, లక్కెపురం నరేష్ తదితరులున్నారు.

## ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌కు సంబంధించి ఫోన్ సంభాషణలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హ్యాక్ చేస్తుంది

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌కు సంబంధించి ఫోన్ సంభాషణలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హ్యాక్ చేస్తుందంటూ ఆరోపిస్తూ బిఎస్‌పి పెద్దపల్లి నియోజక వర్గ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ మహిళా కన్వీనర్ రామిల్ల శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఎస్‌పికి రాను రానున్న ప్రజాధారణ పెరుగుతోందని, దీనిని తట్టుకోలేకే తమ అధినేత ఫోన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నిఘా పెట్టారంటూ వారు మండిపడ్డారు. రాఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌ను అడ్డుకునే దమ్ము, ధైరం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ప్రభుత్వ సమకారం లేకుండా ట్యాపింగ్ ఎవరూ చేయలేరని, ఆ అవకాశం ఇంకెవరికి ఉంటుందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌కు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు కుక్క కమల, కాంపెల్లి సాగర్, ఆరెపల్లి జాన్సీ తదితరులున్నారు.

## తెలంగాణ రవాణా వ్యవస్థ అభివృద్ధి ఆర్టీసి కార్మికుల వేతనాలు పెంపు

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సిఎం కెసిఆర్ ప్రత్యేక కృషితో తెలంగాణలో రవాణా వ్యవస్థ ఎంతో మెరుగుపడిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్‌లో ఆర్టిసి లగ్జరీ బస్సును ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల ఆర్టిసి సిబ్బందికి శుభాకాంక్షలు....తెలంగాణ రోడ్డు రవాణా వ్యవస్థ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ఆర్టిసి ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు.రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆర్టిసి కార్మికుల వేతనాలు పెంచడం జరిగిందన్నారు.ఆర్టిసిలో కార్గో సర్వీస్ ఏర్పాటు చేయడం ద్వారా ఆర్టిసికి లాభాలు పెరిగాయని,జగిత్యాల కొత్త బస్టాండ్‌ను కోటి రూపాయల నిధులతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు.పాత బస్టాండ్‌లో సైతం బస్టాండ్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని,ధర్మపురి వెళ్లే బస్‌లకు నూతన బస్ షెల్టర్‌లను ఏర్పాటు చేశామన్నారు.ఆర్టిసి ప్రయాణం సురక్షితం,సుఖవంతం అని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లావణ్య ప్రవీణ్, డిపో మేనేజర్,ఆర్టీసి సిబ్బంది,నాయకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## సహాయట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధులకు చేయూత

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని సహాయ ట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధులకు, పేదవారికి శనివారం చేయూత నందించారు. దీనిలో భాగంగా మండలం లోని నాగారం గ్రామానికి చెందిన బెల్లంకొండ విఠల్‌రెడ్డికి చేతికర్రను అంది ంచారు. అదేవిధంగా పట్టణం లోని నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తు వులను అందించారు. పేద వారిని ఆదుకోవటానికి సహాయ ట్రస్టు ఆధ్వర్యంలో సహాయం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ట్రస్టు అధ్యక్షుడు మేడగోని వెంకటేష్, ట్రెజరర్ కొమురోజు సురేశ్, సభ్యులు రావర్తి అఖిల్‌తో పాటు మాజీ వార్డు సభ్యులు టక్కెగారి రాధాకృష్ణ, సీనియర్ న్యాయవాది రఘోత్తంరెడ్డి, గోటికార్‌కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా హెల్త్ క్యాంప్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని జూలపల్లి గ్రామంలో సింగరేణి ఆర్జీ 3 ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్‌ను నేడు నిర్వహిస్తున్నట్లు కమాన్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని హైస్కూల్ వద్ద ఈ క్యాంప్ ఏర్పాటు చేస్తారని, 9 రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మంత్రి గంగుల కమలాకర్‌ను పరామర్శించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్ర బిసి సంక్షేమ,పౌర, ఆహార, వినియోగ దారుల వ్యవ హారాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య (85) ఇటీవల మృతి చెందగా నేడు జగిత్యాల జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ కరీంనగర్‌లోని మంత్రి గంగుల కమలాకర్ నివాసానికి వెళ్లి, మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.మల్లయ్య మృతిపట్ల సంతాపం తెలిపి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.వెంట వెల్గటూర్ మాజీ జెడ్పిటిసి గంగుల అశోక్,బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్,బండారి నరేందర్,కౌన్సిలర్ తోట మల్లికార్జున్,నాయకులు చెట్లపల్లి సత్యం,కొలగాని సత్యం,బండారి రాజ్‌కుమార్,దిటి అంజన్న,కొలగాని శ్రీనివాస్,కొలగాని మధు,చిట్ల రమణ,రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి టిడిఎఫ్ జిల్లా నాయకులు వి.మల్లేశ్వర్ రావు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో డిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరిని శనివారం కమాన్‌పూర్ మండల విద్యాధికారి పల్లెపాటి సంపత్ రావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఎంతో కాలంగా నిలిచిపోయిన ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు జి.రవీందర్, దశరథం, ఉపాధ్యాయులున్నారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :



ఎజెఆర్ నేతాజీ ఫౌండేషన్ అధ్వర్యంలో శనివారం కరీంనగర్‌లోని సెయింట్ జాన్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ముగ్గుల పోటీలలో జిల్లా వ్యాప్తంగా సుమారు 250 మంది మహిళలు పాల్గొని రంగు రంగుల రంగవళ్ళులను వేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ... సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా గండె కల్పనరావు, మల్లేశ్వరి, రేణుక, నీరజ, విశ్వజ్యోతి, రమాదేవి, గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా సిస్టర్ ఇన్నాలులు వ్యవహరించగా, ప్రథమ బహుమతి వరలక్ష్మీ (వన్నారం, రామడుగు), రెండవ బహుమతి సింధు (గోదావరిఖని), మూడవ బహుమతి స్వరూప (వేములవాడ)లు నిలిచారు. విజేతలకు జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎజెఆర్ నేతాజీ ఫౌండేషన్ చైర్మన్ అంబటి జోజిరెడ్డి, బిజిగిరి నవీన్, గవ్వ వంశీధర్‌రెడ్డి, సంతోష్, గుండేటి శ్రీనాథ్, పెద్దెళ్ళి శేఖర్, నారాయణరెడ్డి, మంద మహేందర్‌రెడ్డి, రొడ్డ శ్రీధర్, శ్రీనివాస్, అంజనేయస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జిల్లాలో నెలకొన్న విద్యా రంగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాధికారిని మాధవికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా పక్షాన వినతి పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్బంగా టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాంపల్లి లక్ష్మణ్, గద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో దసరా సెలవులలో జరిగిన సిడబ్ల్యూఎస్ఎన్ ఆన్‌లైన్ ట్రైనింగ్‌లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కాంపెన్సేటరీ క్యాజువల్ లీవ్స్ మంజూరు



చేయాలని, ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలకు ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేయాలని, ఎస్ఎస్‌సి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నందుకు స్నాక్స్ నిధులు వెంటనే మంజూరు చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో ఉపాధ్యక్షులు కాట నర్సయ్య గౌడ్, సంఘం బాధ్యులు శ్రీమాన్, రాజేందర్ తదిత రులున్నారు.

## సిఎం రిలిప్ పండ్ చెక్కుల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని 22వార్డులో లబ్ధిదారులకు శనివారం వార్డు కౌన్సిలర్ కల్లూరి లత సిఎం రిలిప్ పండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు మేరుగైన వైద్యం అందించుటకు సిఎం రిలిప్ ఫండ్ ఉపయెగ పడుతుందని అన్నారు. మంత్రి కేటిఆర్ ప్రత్యేక చోరవతో సిఎం రిలిప్‌ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. వార్డులోని బాల్యాల బాలయ్యకు లక్ష రుపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధు, పంగ మధు, తోట శంకర్, శ్రీకాంత్, జాని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బహుజన క్లాస్ టీచర్ అసోసియోషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి లక్ష్మన్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం బిసిటిఎ ఉపాద్యాయ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరటం చేయడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి జిలాలో పని చేసి 317 జీవో ప్రకారం ఇతర ప్రాంతలకు వెళ్ళిన వారికి సర్వీస్ నష్టం జరుగకుండా చూడాలని అన్నారు. డిఎ బకాయిలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షుడు లక్ష్మినారయణ, మల్లేశం, పులి రాంగోపాల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## కూలి రేటు పెంచాలని అర్ధనగ్న ప్రదర్శన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సైజింగ్ కార్మికుల కూలి రేటు పెంచాలని శనివారం పట్టణంలోని గాంధిచౌక్‌లో కార్మికులు, నాయకులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర కమిటి సభ్యుడు సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ అర్‌డివో, కలెక్టర్‌కు, జౌళి శాఖ కార్యాలయంలో కూలి రేటు పెంచాలని వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. యాజమానుల స్పందించకుండా కూలి రేటు పెంచడం లేదని అన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కిషోర్, రాము, సతీష్, శ్రీనివాస్, శ్రీధర్, తిరుపతి, పెంటప్ప, రమేష్, ఈశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జెసి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



డిసెంబర్‌లో మైసూర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో పాల్గొని పెద్దపల్లి పట్టణానికి చెందిన గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. జాతీయ స్థాయి పోటీల్లో 8వ తరగతి విద్యార్థులు కూన వరూధి, బొజ్జ అక్షర, మారం శ్రావ్య, 7వ తరగతికి చెందిన బండి సాత్విక్, పెద్ది వెంకట్, మాధవ్‌లు తమ సత్తా చాటారు. కాగా వారికి పెద్దపల్లి జాయింట్ కలెక్టర్ వి.లక్ష్మినారాయణ చేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. తమ విద్యార్థులు జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో రాణించడం పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన పిఇటి స్రవంతిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ ఉన్నారు.

## ఈ నెల 18న రెండవ విడుత కంటి వెలుగు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఈ నెల 18న రెండవ విడుత కంటి వెలుగు



కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో మంత్రి కేటిత్ ప్రత్యేక చోరవతో ఎల్‌విప్రసాద్ కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాణ్యమైన కంటి వైద్య సేవలు అందతున్నాయని అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో 100 రోజుల పాటు నాణ్యమైన కంటి పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎస్సీ ప్రత్యేక తరగతులలో సెలవు రోజుల్లో మినహాయింపు ఇవ్వాలి

జగిత్యాల, ప్రభాతవార్త :

స్కెర్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఎస్‌సి ప్రత్యేక తరగతులు ఆదివారం, సాధారణ సెలవుల నుండి మినహాయింపు ఇవ్వాలని శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి బి.జగన్మోహన్ రెడ్డిని జగిత్యాల టిఆర్టీయు టిఎస్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధనప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పన్నాల లింగారెడ్డి, జిల్లా కార్యదర్శి బానుక శ్రీనివాస్, మేడిపల్లి మండల బాధ్యులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.




## రామగుండం ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్‌గా వి.సత్యనారాయణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్‌గా కరీంనగర్ పోలీస్ కమీషనర్‌గా కొనసాగుతున్న వి.సత్య నారాయణకు అదనపు బాధ్యతలను అప్పగించారు. రామగుండం పోలీస్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన ఎస్. చంద్రశేఖర్ రెడ్డి మల్టీజోన్ వన్ ఐజీగా బదిలీ కావడంతో ఆయన శనివారం రిలీవ్ అయ్యి వెళ్లారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్‌గా కొనసాగుతున్న వి.సత్యనారాయణకు ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వం రామగుండం సిపిని నియమించే వరకు సత్య నారాయణ ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు.

## బియ్యం వితరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



పట్టణంలోని బివైనగర్ 34వార్డులో వడ్లకొండ సుశీల కొద్దిరోజుల క్రితం మృతి చెందగా వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన, సందీప్ విషయం తెలుసుకొని అందుబాటులో లేకున్న వారి కుటుంబానికి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం దర్మకర్త మామిడాల రమణ, నాయకులు పాల్గొన్నారు.

## తీన్‌తార్ పిసి ప్రభ్వుత వస్త్రానికి కార్మికుల కూలి రేటు పెంచాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




ప్రభుత్వం అర్డర్ బతుకమ్మ చీరకు కూలి రేటు పెంచడం జరుగుతుంది, తీన్‌తార్ పిసి ప్రభుత్వ వస్త్రానికి కూలి రేటు అందించడం లేదని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముషం రమేష్ అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ముషం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం సిరిసిల్లలో అనేక రకాల ప్రభుత్వం బట్ట తయారు చేయడం జరుగుతుందని అన్నారు. బతుకమ్మ చీరాలకు సంబంధించిన కార్మికుల కూలి మాత్రమే అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని, మిగత కేసిఆర్ కిట్, రంజాన్, క్రిస్మస్ వంటి అర్డర్‌లకు మాత్రం కూలి రేటు పెంచడం లేదని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కూలి రేటు పెంచాలని అన్నారు. పది రోజుల క్రితం జౌళి శాఖ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. కూలి రేటు పెంచకపోతే ఉత్పత్తి నిలుపుదల చేయాడం జరుగుతుందని తెలిపారు. మీటరుకు మూడు రుపాయల 25 పైసలు పెంచిలని అన్నారు. ఈ సమావేశంలో కార్మికుల సంఘం జిల్లా నాయకులు గుండు రమేష్, ఎలిగేటి రాజశేఖర్, చంద్రకాంత్, రాజశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చలి పంజా

- గ్రామాలను కమ్మేస్తున్న మంచు దుప్పటి
- ఇబ్బందులు పడుతున్న వృద్ధులు - గొంతు సమస్యలతో జనం అవస్థలు
- వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు
- నాలుగు రోజులుగా పొగమంచు ప్రభావం





**కోనరావుపేట,ప్రభావార్త:** నాలుగు రోజులుగా పల్లెలను పొగమంచు దుప్పటి కమ్మేస్తుంది. ఈ పొగమంచు ప్రభావంతో వృద్ధులు అవస్థలు పడుతుండగా, మరి కొందరు గొంతు సమస్యలతో బాధపడుతున్నారు. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో జనమంతా చలి బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోనరావుపేట మండలంలో ఈ నెల 3 నుంచి వాతవరణంలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. వ్యవసాయ పనులతో ఇతర పనులకు వెళ్లాల్సిన వారు వెచ్చని దుస్తులు ధరించిపోయే పరిస్థితి నెలకొంది. సాయంత్రం కాగానే ఇండ్లకే పరిమితం అవుతున్నారు. రాత్రి అయ్యే సమయంలోపే ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఇండ్లకు చేరుకుంటున్నారు. ఎందుకంటే చలి తీవ్రత తీవ్రంగా ఉంది. ఉదయం పూట 8 గంటల వరకు గ్రామాల్లో పొగ మంచు కమ్ముకోని ఉంటుంది. ఎదురుగా వచ్చే, వాహనాలు, మనుషులు కనిపించలేని విధంగా మంచు ప్రభావం చూపుతోంది. సాయంత్రం పూట ప్రధాన వీధుల వద్ద చలిమంట కాగుతున్నారు. ఇదంతా వాతావరణంలో కలిగిన మార్పులతోనే, చలి ఇలా వరుసగా పొగమంచు ప్రభావం కనిపించలేదని, నాలుగు రోజులుగా ఇలానే పొగమంచు కనిపించడం మొదటి సారిగా చూస్తున్నామని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇలాగే మరికొన్ని రోజులు పొగమంచు ఉంటే వృద్ధులు, చిన్నారులు తీవ్రంగా ఇబ్బందులు పడే ఆవకాశం ఉందనీ వైద్యులు పేర్కొంటున్నారు. వరి నాట్లు వేసే సమయం కావడంతో కూలీలకు, రైతులు ఉదయం పూట పొలంలో పనులు చేయాలంటే భయపడుతున్నారు. రాత్రి, ఉదయం పూట బయటకు వెళ్లే పనులను వాయిదా వేసుకోని, ఇంటి పట్టూన ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పొగమంచు కారణంగా పలు వ్యాధులు సోకే ప్రమాదం లేకపోలేదని వైద్యులు సూచిస్తున్నారు. ఏది ఏమైనా మంచు దుప్పటి నాలుగు రోజులుగా ప్రజల పై పంజా విసురుతుంది.

## ఆదివరహస్వామిని దర్శించుకున్న కొలంబియా వాసి




**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆదివరహ స్వామి ఆలయాన్ని శనివారం దక్షిణ అమెరికాలోని కొలంబియాకు చెందిన వామన స్వామి సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. వామన స్వామి ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కొలంబియా నుంచి గత 20 సంవత్సరాల క్రితం శ్రీమన్నారాయణుడి భకు_నిగా మారి దేశంలోని ఉత్తర ప్రదేశ్‌లో గల బృందవనానికి చేరుకోవడం జరిగిందిన, ఈ బృందావనంలోనే తన పేరును వామనస్వామిగా ఓ గురు స్వామి తన పేరు మార్చారని తెలిపారు. ఇక్కడకి వచ్చిన నాటి నుంచి శ్రీమన్నారాయణుడి భక్తునిగా దేశంలోని వైష్ణవ ఆలయాలను సందర్శిస్తూ వస్తున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలోనే వైష్ణవ ఆలయాల విశిష్టతను గూగుల్ ద్వారా తెలుసుకుంటూ ఆ ఆలయాలను సందర్శించి స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లాలోని కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరహ స్వామి క్షేత్రాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఈ క్షేత్రానికి వచ్చే ముందు ఆలయ అర్చకులు కలకుంట్ల వరప్రసాద చార్యులుకు ఫోన్ చేసి ఆదివరహ స్వామి ఆలయ విశిష్టతను తెలుసుకున్నానని, ఇక్కడి ఆదివరహ స్వామి క్షేత్రం ఎంతో చారిత్రాత్మక నేపథ్యం కలిగిందని, ఈ క్షేత్రంలోని స్వామివారిని దర్శించుకోవడం తన పూర్ణ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. కొద్ది రోజుల పాటు ఈక్షేత్రంలోనే ఉంటానని తెలిపారు.

## తడి పొడి చెత్తపై అవగాహన

- చెత్త బుట్టిలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్



**వేములవాడ, ప్రభాతవార్త :** స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా వేములవాడ పట్టణంలోని 27వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు శనివారం చెత్త బుట్టీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా 28 వార్డులకు గాను ప్రతీ ఒక్క వార్డుకు ఒక ఆటోని కేటాయించడం జరిగిందని, పట్టణ ప్రజలు ఎవరూ కూడా రోడ్డుపై చెత్త వేయవద్దని తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు అందించి సిబ్బందికి సహకరించాలన్నారు. 3వ విడత చెత్త బుట్టీల పంపిణీలో భాగంగా పట్టణ ప్రగతి నిధులు దాదాపు 10 లక్షలతో నూతన చెత్త బుట్టలు కొనుగోలు చేసి లేనివారికి రానున్న రోజుల్లో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజల సహకారం ఉంటేనే పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచడం వీలవుతుందన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు సారథ్యంలో వేములవాడ పట్టణం క్లీన్‌గా గ్రీన్‌గా ఉండేందుకు మా పాలకవర్గం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.అన్వేష్, వార్డు కౌన్సిలర్ గోలి మహేష్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ కిరణ్, జవాన్ గొట్టం రాజయ్య, వార్డు ఆర్పీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ గుర్తించాలి




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని జిల్లా విద్యాధికారి ధనలకోట రాధకిషన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీతనగర్ పాఠశాలలో టిఎస్ఎస్‌టిఎఫ్ అధ్వర్యంలో రుక్మిణి గోవిందరావు ఎడ్యుకేషనల్ ట్రస్టు సౌజన్యంతో జిల్లా స్థాయి 10వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరిక్ష నిర్వహించారు. ముఖ్య అతిధిలు డిఈవో రాధకిషన్ హజర్యరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిక్షల ద్వారా విద్యార్థుల ప్రతిభను గుర్తిచాలని అన్నారు. పదవ తరగతి, పబ్లిక్ పరిక్షలను దృష్టిలో ఉంచుకొని టాలెంట్ టెస్టులను ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం పరిక్షలో ఉత్తిరణత పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, అర్‌జిపి ట్రస్ట్ మేనేజర్ రాజేష్, సలా ఉద్దిన్, దివాకర్, శ్రీనివాస్, రాజేష్, శంకర్, రవి, రాజలింగం, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





**వేములవాడ, ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపునిచ్చారు. శనివారం బిజెపి రాష్ట పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో బూత్ కమిటీల సమ్మేళనం వర్చువల్‌గా నిర్వహించారు. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గంలో పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అసెంబ్లీ బూత్ కమిటీలతో వర్చువల్‌గా బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్థాయి బూత్ కమిటీ సభ్యులతో పాటు జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, అసెంబ్లీ పాలక్ పఠాన్ చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, అసెంబ్లీ ప్రభారి మీసాల చంద్రయ్య, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, ఎంపీపీ బండ మల్లేశం, అధికార ప్రతినిధి గోపు బాలరాజు, ముప్పిడి శ్రీనివాస్, కోడిపల్లి గోపాల్‌రెడ్డితో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రామగుండం ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్‌గా వి.సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్‌గా కరీంనగర్ పోలీస్ కమీషనర్‌గా కొనసాగుతున్న వి.సత్యనారాయణకు అదనపు బాధ్యతలను అప్పగించారు. రామగుండం పోలీస్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన ఎస్.చంద్రశేఖర్ రెడ్డి మల్టీజోన్ వన్ ఐజీగా బదిలీ కావడంతో ఆయన శనివారం రిలీవ్ అయ్యి వెళ్లారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్‌గా కొనసాగుతున్న వి.సత్యనారాయణకు ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వం రామగుండం సిపిని నియమించే వరకు సత్యనారాయణ ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు.

# రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపులో బూత్ కమిటీలదే కీలక భాద్యత

- మంథనిలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి
- బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి





**మంథని - ప్రభాతవార్త:** రానున్న సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ గెలుపులో బూత్‌కమిటీ సభ్యులదే ప్రధాన భూమిక ఉంటుందని దీనికోసం ఇప్పటినుండే బూత్‌కమిటీ సభ్యులు అంకిత భావంతో కృషిచేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బూత్‌కమిటీ సమ్మేళనంలో భాగంగా శనివారం మంథనిలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌లో బూత్‌కమిటీ సభ్యులతో జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా వర్చువల్ సమావేశంలో ఆయన పాల్గొని ఆయన మాట్లాడారు. బూత్‌కమిటీలు గ్రామస్థాయిలో ఉంటాయి కాబట్టి గ్రామస్థాయి నుండి కమిటీలు చురుగా వనిచేస్తే బిజెపి పార్టీ విజయతీరాలకు చేరుకుంటుందన్నారు. మంథని నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాని ప్రతిపక్షపాత్ర పోషించాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చుట్టపు చూపుగా మంథనికి వస్తున్నాడని అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తన సంపాదనకోసమే చూస్తున్నాడని అందుచేత మంథని నియోజకవర్గం ప్రజలు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతాపార్టీ వైపు చూస్తున్నారని దీనిని బిజెపి నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీలు అనుకూలంగా మలుచుకోవటం కోసం ఇప్పటినుండి క్షేత్రస్థాయిలో పార్టీని ముందుకు తీసుకరావాలన్నారు. ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వం బడుగుల పేదల అభ్యున్నతి కోసనం పనిచేస్తుందని కేంద్ర ప్రభుత్వం ద్వార ప్రజలకు అందుతున్నసంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో వివరించాలన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్రం నిధులతోనే జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఇంకుడుగుంతలు రోడ్లు, గ్రామపంచాయితీ భవనాలు, హరితహారం, స్మశానవాటికలు, ఎల్ఇడి లైట్లు కేంద్రం నిధులనుండి వస్తున్నాయని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రధాని అవాస్ యోజన పథకం రాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్నాడని ఆ పథకం వస్తే ప్రతి పేదవానికి రూ.3లక్షల వచ్చేవని ఆయన అన్నారు. దళితబంధు పథకం ద్వార కేవలం అధికార పార్టీకి చెందినవారికి మాత్రమే ఇస్తున్నారని దళితబందును రాష్ట్రంలోని దళితులందరికి ఇవ్వాలన్నారు. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని అసెంబ్లీ ప్రబరి అనిల్‌రెడ్డితో పాటు అన్ని మండలాల అధ్యక్షులు, మండల ఇంచార్జీలు, ప్రధానకార్యదర్శులు, సీనియర్ నాయకులు, బూత్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వేతన ఒప్పందం అమలులో బిఎంఎస్ కీలకపాత్ర

- కొత్తకాపు లక్ష్మారెడ్డి ర్యాలీ విజయవంతం చేయాలి : బిఎంఎస్ సత్తయ్య




**రామగిరి, జనవరి07, ప్రభాతవార్త :** 11వ వేజ్‌బోర్డులో మెరుగైన వేతన ఒప్పందం అమలు చేయడంలో సింగరేణి కోల్‌మైన్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కీలక పాత్రను పోషించిందని అధ్యక్షులు యాదగిరి సత్తయ్య శనివారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3ఏరియా ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్ ఆధ్వర్యంలో సెంటీనరీకాలనీలో యూనియన్ కార్యలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా పాల్గొన్న అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడారు. కార్మికుల, సమస్యల పరిష్కారం, వారి సంక్షేమమే లక్ష్యంగా సింగరేణి కోల్‌మైన్ కార్మిక సంఘ్ పని చేస్తోందన్నారు. అందుకు నిదర్శనమే 11వ వేజ్‌బోర్డులో 19శాతంను నల్లగని కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం అమలు చేయడంకు భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) జాతీయ బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి (జెబిసిసిఐ సభ్యులు) ప్రత్యేక భూమికను పోషించారని అన్నారు. అదే విధంగా వేజ్‌బోర్డుకు సంబంధించిన వివిధ విషయాలను కార్మికులకు, కార్మిక కుటుంబాల సభ్యులకు స్వయంగా జెబిసిసిఐ సభ్యులు ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి నేడు వివరించడంకు సెంటీనరీకాలనీకి రానున్నారని పేర్కొన్నారు. ఈక్రమంలో ఆయనకు కల్వచర్ల గ్రామం వద్ద భారీ ఎత్తున స్వాగతం పలకడంకు కార్మికులు, బిఎంఎస్ కార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. అదే విధంగా అక్కడి నుంచి ఆయన బైక్ ర్యాలీ ద్వారా ప్రధాన రోడ్డు వేంట అదే విధంగా సెంటీనరీకాలనీలోని కార్మికుల పురవీధుల్లో యాత్రను సాగించనున్నారని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి తెలిపారు. అనంతరం తెలంగాణ చౌరస్తా వద్ద భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసభలో 11వ వేజ్‌బోర్డులో జరిగిన పూర్తి విషయాలను, అదే విధంగా సింగరేణి కార్మికుల కొరకు సింగరేణి కోల్‌మైన్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) నిరంతరంగా పని చేస్తున్న తీరును వివరించనున్నారని సత్తయ్య తెలిపారు. నేడు జరిగే ఈకార్యక్రమాల్లో బిఎంఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్ (జెబిసిసిఐ సభ్యులు) బిఎంఎస్ రాష్ట్ర ఇంచార్జీ మంద రమాకాంత్, అఖిల భారత ఖాదన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పులి రాజిరెడ్డి, ప్రధానకార్యదర్శి పవన్, తదితరులుపాల్గొంటారన్నారు. ఈ కార్యక్రకమాల్లో అధిక సంఖ్యలో కార్మికులు, బిఎంఎస్ కార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో పాల్గోన్నాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బిఎంఎస్ నాయకులు మామిడి స్వామి, పోతరాజు రాజు, గాజుల వెంకటస్వామి, వల్లెపు సురేష్, సత్యనారాయణ తదితరులున్నారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త :** ఎస్ఐ, కానిస్టేబుల్ అర్హత పరీక్షల్లో, దేహదారుఢ్య పరీక్షల్లో అనేక తప్పులు కొత్త నిబంధనలు తీసుకవచ్చి అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేశారని, అభ్యర్థులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. శనివారం స్థానిక కమాన్ చౌరస్తా వద్ద ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ... పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ ఒంటెద్దు పోకడలతో ఇష్టానుసార నిర్ణయాలతో అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు అనేక రకాలుగా మానసిక వేదనకు గురవుతున్నారని ప్రశ్నపత్రంలో తప్పిదాలు వచ్చాయని దాని ద్వారా లక్షలాది మంది అభ్యర్థుల జీవితాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తప్పుగా వచ్చిన ప్రశ్నలకు మార్కులు కలపాలని హైకోర్టు ఆదేశించిన పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. ఈవెంట్స్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పెంచడం జరిగిందని, పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఆయన కోరారు. రన్నింగ్‌లో అర్హత పొందిన అభ్యర్థులందరికి మెయిన్స్ అవకాశం కల్పించాలన్నారు. ప్రిలిమ్స్ ప్రాథమికి మల్టీపుల్ పరీక్షల్లో తప్పుగా వచ్చిన 7 ప్రశ్నలకు మార్కులు కలపాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హైదరాబాద్‌ను దిగ్బంధిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారపు వెంకటేష్, మచ్చ రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ కనకం సాగర్, కేశబోయిన రాము యాదవ్, నగర నాయకులు సందీప్‌రెడ్డి, బీరం సాయికృష్ణ, వినయ్‌రెడ్డి, హరి, నాగసాయి, అనిరుద్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభను కనబరిచిన ప్రజ్ఞ విద్యార్థిని మానస



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ వారు ఈ నెల 4-6 తేదిల్లో రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలను ఖమ్మం జిల్లాలో నిర్వహించారు. ఈ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల జిల్లా వాసి,ప్రజ్ఞా గ్లోబల్ సిబిఎస్ఈ స్కూల్లో 8వ తరగతి చదివే గాజెంగి మానస పాల్గొనడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తూ జగిత్యాలకు చెందిన గజెంగి మానస కీలక పాత్ర పోషించింది. ఈ శుభ తరుణంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వరరావు, సెక్రెటరీ బాసరవేణి లక్ష్మణ్,ప్రజ్ఞ గ్లోబల్ సిబిఎస్ఈ స్కూల్ కరస్పాండెంట్ జనగామ అనిల్,ప్రిన్సిపల్ అనిల్, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు మానసను అభినందించారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

- 70 మందికి కల్యాణ చెక్కుల పంపిణీ - దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేత
- జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ





**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పడినంకా సబ్బండ వర్గాల సంక్షేమ లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు. శనివారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి పెద్దన్నగా నిలిచాడనీ, అందుకే అన్ని సమయాల్లో ఆదుకుంటున్నాడనీ అన్నారు. నిరుపేద యువతులకు వివాహానికి ప్రభుత్వం పక్షాణ కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నారని అన్నారు. ఈ పథకాల ద్వారా మండలంలో 1500 వందల మందికి రూ. 13 కోట్ల 18 లక్షల చెక్కులను అందజేశామన్నారు.దివ్యాంగులకు, వృద్ధులకు అమలవుతున్న సంక్షేమ పథకాల్లో ఇతర రాష్ట్ర ప్రభుత్వాల కన్నా, తెలంగాణ ప్రభుత్వం మిన్నగా ఉంటుందన్నారు. ప్రతి దివ్యాంగుడికి ఆసరా పింఛన్ ద్వారా రూ.3016లు అందజేస్తుందన్నారు. అందులైనా బాల బాలికలకు ప్రత్యేక విద్య బోధనకై ఉపాధ్యాయులకు అందుల విద్య బోధన శిక్షణ కేంద్రాలు అందజేయడం జరిగిందన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా ట్రై మోటార్ వెహికల్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కేసీఆర్ కిట్,రైతు బంధు,రైతు బీమా,దళిత బంధు, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా పంట పొలాలు సాగు నీరు, మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ, అమ్మ ఒడి, ఆరోగ్య లక్ష్మి, 24 గంటల కరెంటు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత డయాలసిస్ కేంద్రాలు, బస్తీ దవాఖానాలు,పల్లెప్రగతి, హరిత హారం లాంటి ఎన్నో అద్భుత పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్,వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత,డీఋవో లక్ష్మిరాజం, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శయ్య,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య,పాక్స్ చైర్మన్లు బండనర్సయ్య,సంకినేని రామ్మోహన్‌రావు,తహసీల్దార్ నరేందర్,ఎంపీడీవో రామకృష్ణ, సీడీపీవో ఎల్లయ్య,సర్పంచ్‌లు వంశీరావు,రేఖ, గంగాధర్, సంతోష్, అశోక్, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, వంగపల్లి శ్రీనివాస్, రమణారెడ్డి, జీవన్‌గౌడ్, సంతోష్,బాపురెడ్డి తదితరులు ఉన్నారు.



# ఖాకీ కల సాకారం చేసుకోండి.. మీకు అండగా మేమున్నాం : ఎంపీపీ

### కష్టపడి చదవండి ఇష్టమైన జాబ్ కొట్టండి : జడ్పీటీసీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువడగానే ముస్తాబాద్ మండల పేద విద్యార్థులు కోచింగ్ సెంటర్ల పేరిట దూర పట్టణాలకు వెళ్లడం రూమ్ తీసుకోవడం కోచింగ్‌కు డబ్బులు కట్టడం అందుకోసం వారి తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితులు ఎదురవకూడదని ముఖ్యంగా కోచింగ్ కోసం దూర ప్రాంతాలకు అమ్మాయిలను పంపడం ఇష్టంలేని కొందరు తల్లిదండ్రుల వల్ల ఆ విద్యార్థినీలు వారి జాబు కలను కల్లగానే నిలిచి పోయే పరిస్థితుల్లో నా మండల విద్యార్థులు కోచింగ్ సెంటర్ కోసం ఇబ్బందులు పడవవద్దని ఎవరూ అడగకముందే తనకు తానుగా ప్రెస్‌మీట్ పెట్టి కేటీఆర్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంబిస్తున్నామని మనలోని నిరుపేద విద్యార్థులు ఎవరూ ఇబ్బందులు పడవద్దని మీకు అండగా మేమున్నామని ఎంపీపీ జనగామ శరత్‌రావు పాత్రికేయ సమావేశంలో తెలిపారు. అందుకు అనుగుణంగానే ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుకొని కేటీఆర్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను అద్భుతంగా ప్రారంభించారు. ఈ కోచింగ్ సెంటర్‌కు సుమారు 150 మంది విద్యార్థుల వరకు హాజరు కావడంతో మంచి ఫ్యాకల్టీని మాట్లాడి కోచింగ్ ప్రారంభించారు. ఈ క్రమంలో విద్యార్థులు భోజనం కోసం ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశ్యంతో ఎంపీపీ జనగామ శరత్‌రావు వారికి మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని కల్పించారు. ప్రముఖులు ఈ కోచింగ్ సెంటర్‌ను సందర్శిస్తూ వారి యొక్క అనుభవాలను విద్యార్థులకు తెలుపుతూ ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చారు. స్టడీ మెటీరియల్‌ను స్వయంగా కేటిఆర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు సీఐ ఉపేందర్ సలహాలతో ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో దగ్గరుండి విద్యార్థులకు అనుక్షణం పోలీసు వారి సహకారం అందించారు. ఈ సమయంలో కానిస్టేబుల్ బాల శ్రీనివాస్ విద్యార్థులకు అందించిన ప్రోత్సాహం మరువలేనిది. చివరకు 130 మంది విద్యార్థులకు గాను ప్రిలిమినరీ పరీక్షల్లో 65 మంది విద్యార్థులు క్వాలిఫై కావడంతో మళ్లీ వాళ్లు గ్రౌండ్ కోసం ఇబ్బంది పడకూడదని ఆ 65 మంది విద్యార్థుల కోసం గతంలో ఏర్పాటు చేసుకున్న గ్రౌండ్ చెరువులో వర్షం నీటిలో మునిగిపోవడంతో ఎంతో శ్రమకోర్చి ఎస్ఐ వెంకటేశ్వర్లు జూనియర్ కాలేజీ వద్ద మళ్లీ గ్రౌండ్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం ఈవెంట్స్‌ను ప్రారంభించారు. ఎస్పీ చేతుల మీదుగా ఈవెంట్స్‌కు సంబంధించిన డ్రెస్ మెటీరియల్ విద్యార్థులకు అందించారు. ఈ సమయంలోనూ విద్యార్థులు అలసిపోకూడదని శక్తి హీనులుగా ఉండకుండా దృఢంగా తయారు కావడానికి ఎంపీపీ శరత్‌రావు ప్రతి విద్యార్థికి రెండు కోడిగుడ్లను అల్పాహారంగా అందించారు. ఈవెంట్స్ విషయంలో విద్యార్థులకు కానిస్టేబుళ్లు కుమార్, మల్యాల రవి అందించిన ప్రోత్సాహం ఎనలేనిది. ప్రాక్టీస్ చివరి రోజుల్లో స్టేషన్ సిబ్బంది మొత్తం ఎవరికి వీలైనప్పుడు వాళ్ళు



విద్యార్థులకు తగిన సలహాలు సూచనలు చేస్తూ వారితో పాటే గ్రౌండ్లో కష్టపడడం అభినందనీయం. ఇదిలా ఉండగా ఈవెంట్స్‌లో 65 మందికి గాను 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవడంతో ఎంపీపీ జనగామ శరత్‌రావు ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. వెంటనే విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి మీ ఒంటిపైన ఖాకీ డ్రెస్ కలను సాకారం చేసుకోండి మీకు అండగా మేమున్నామని ప్రోత్సహించారు. త్వరలోనే పోటీ పరీక్షల కోసం మళ్లీ ఫ్యాకల్టీని నియమించి క్లాసులు ప్రారంభిస్తామని ప్రకటించడంతో విద్యార్థులు చప్పట్లతో క్లాస్ రూమ్ దద్దరిల్లిపోయింది. విద్యార్థులను ఉద్దేశించి జడ్పిటిసి గుండం నరసయ్య మాట్లాడుతూ ఎంతో ఖర్చుతో కూడినటువంటి ఈ కేటిఆర్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఎంపీపీ జనగామ శరత్‌రావు మండల కేంద్రంలో నిర్వహించి ఈ మండలంలోని పేద విద్యార్థులకు ఎనలేని సేవ చేస్తున్నారని దీన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మీ బాధ్యతగా కష్టపడి చదవడం ఇష్టమైన జాబ్‌ను సంపాదించండి అని

---

# చెవిలో పువ్వుతో నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలానికి డిగ్రీ కాలేజ్ మంజూరు చేశామని ప్రకటించి మండల ప్రజల చెవిలో కేటిఆర్ పువ్వు పెట్టారని ఆరోపిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లా బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద చెవిలో పువ్వుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏళ్ళ బాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో డిగ్రీ కళాశాల సాధన కోసం విద్యార్థులతో కలిసి ఎన్నోసార్లు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించామని, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన రోజే కాంగ్రెస్ పార్టీ తరపున ఈ విద్యా సంవత్సరంలోనే కళాశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశామని లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని ఆరోజే హెచ్చరించామని అయినను పాలకులకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే విషయంలో చిత్తశుద్ధి లేకపోవడంతో ఇప్పటివరకు కళాశాల మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు. దాంతో పాటు డబుల్



బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని ప్రకటించారు, తర్వాత సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే వారికి ఐదు లక్షలు ఇస్తామన్నారు. తర్వాత దాన్ని మూడు లక్షలకు కుదించామని చెప్పుకుంటున్నారు. ప్రస్తుతం ఐదు లేదు మూడు లేదు ప్రజలకు ఏదీ లేని పరిస్థితి ఏర్పడిందని, 30 పడకల ఆసుపత్రి కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గతంలో ఆమరణ నిరాహార దీక్ష చేసినా ఇప్పటి వరకు అది కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా ప్రభుత్వం వీటిపై స్పందించకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మొన్న జరిగిన సెస్ ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన ఓటమికి కృంగిపోయే వాళ్లు కాంగ్రెస్ సైనికులు కాదని రానున్న రోజుల్లో ఓటమికి కారణాలను విశ్లేషించుకొని పార్టీ పునర్ వైభవానికి కృషిచేస్తామని అన్నారు.

### అర చేతిలో వైకుంఠం చూపిస్తున్నారు

**- ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్**

మంత్రి కేటిఆర్ ముస్తాబాద్ మండల ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలోనైనా 30 పడకల ఆసుపత్రి విషయంలోనైనా డిగ్రీ కళాశాల విషయంలోనైనా అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎంపీటీసీ చర్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఒకానొక సందర్భంలో మండల కేంద్రంలో కేటిఆర్ మాట్లాడుతూ వీళ్లు చెప్పారనో వాళ్ళు అడ్డుకున్నారనో భయపడి కళాశాల మంజూరు చేయడం లేదని ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు కోసం డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నాని ప్రకటించారని ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్నా కార్యరూపం దాల్చకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే రానున్న రోజుల్లో కేటిఆర్‌ను అడ్డుకుంటామని తెలిపారు.

---

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

ముస్తాబాద్, చిప్పలపల్లి, రామలక్ష్మణపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నాయకులు, పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పదిమంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చిపప్లలపల్లి గ్రామంలో సర్పంచ్ తాడేపు జ్యోతి ఎల్లం ఆధ్వర్యంలో నలుగురు లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ నాలుగు చెక్కులను అందజేశారు. రామలక్ష్మణపల్లి గ్రామంలో సర్పంచ్ దమ్మ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులైన ఇరువురికి రెండు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఆసుపత్రుల పాలై అప్పులు పాలు అవుతున్న సమయంలో



ప్రభుత్వం తరపున సీఎంఆర్ఎఫ్ పేరుతో సహకారం అందించడంతో పేషెంట్ కుటుంబ సభ్యులకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గాండ్ల సుమతి, ఉపసర ్పంచ్ వేముల రవీందర్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు షాదుల్ హుస్సేన్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, ఏఎంసి చైర్మన్ శీలం జనాబాయి, ఏఎంసి డైరెక్టర్ ముత్యాల దేవేందర్, చిప్పలపల్లి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కంచర్ల రాజలింగంగౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు, మాశెట్టి లక్ష్మణ్, రాంరెడ్డి, రామలక్ష్మణపల్లి బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కోటగిరి నాగరాజు, ఉపసర్పంచ్ గూడ రాజు, వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## రాజన్నను దర్శించుకున్న జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు భాస్కర్

**- అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి పదివేల రూపాయలు అందజేత**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరల భాస్కర్ యాదవ్ తన జన్మదినం సందర్భంగా వేములవాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు భాస్కర్‌కు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం ఆవరణలో ఉన్న 150 మంది యాచకులకు భాస్కర్ ఆహార ప్యాకెట్లను పంపిణీ చేసి వారి ఆకలిని తీర్చారు. అనంతరం ఆలయం ముందు వేములవాడ యాదవ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అలాగే తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావు పల్లె గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం తనవంతు సాయంగా పదివేల రూపాయలను అంబేద్కర్ సంఘం నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు రాజయ్య యాదవ్, అంబటి సంతోష్ యాదవ్, గీస మధు యాదవ్, సుద్దాల మహేష్ యాదవ్, జడల చిన్న శ్రీనివాస్ యాదవ్, జెకె యాదవ్, తొట్ల గంగరాజం, విజయ యాదవ్, బొజ్జ మల్లేశం, శ్రీను, యాదవ సంఘం సభ్యులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

**- ఇండియన్ జర్నలిస్టు యూనియన్‌తో టీయూడబ్ల్యూజే సంఘం అనుబంధం**

**వేములవాడ, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలోని టీయూడబ్ల్యూజే హెచ్143 రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా కోరారు. ఈ నెల 8న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర మహాసభకు పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9, 10 తేదీలలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ ప్లీనరీ సమావేశాలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. అల్లం నారాయణ నేతృత్వంలోని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఇకపై ఇండియన్ జర్నలిస్టు యూనియన్‌తో అనుబంధం కొనసాగించనున్నదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న అల్లం నారాయణ నేతృత్వంలోని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘాన్ని ఇండియన్ జర్నలిస్టు యూనియన్ గుర్తించి అభినందించిందన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన మీడియా అకాడమీగా తెలంగాణ మీడియా అకాడమీ గుర్తింపు పొందిందని అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న అల్లం నారాయణ సంఘం దేశంలోనే ముందు వరుసలో నిలిచిందని జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రేగుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ అవినాష్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధితో పేద ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందుతుందని పేర్కొన్నారు. ఈ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవినాష్రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ రాజేశ్వరరావు, మండల రైతు సెల్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు శ్యాగ దేవేందర్, ఎల్లం యాదవ్, చీకోటి మల్లేశం, విజయ్, రామచంద్రారెడ్డి, కిషన్‌రెడ్డి, వర్కల రామచంద్రం, సోషల్ మీడియా ఇంచార్జి గుర్రం సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# షాదీఖానాకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన ఆర్‌డివో హరిసింగ్

## -- సర్వే నెంబర్ 629 లో స్థలాన్ని మైనార్టీలకు అప్పగించండి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంటలోని మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబర్ 629 లో ముస్లీంల షాదీఖానా కొరకు కేటాయించిన స్థలంలో కొంత మంది భూకబ్జాదారులు ఆక్రమించుకుని బ్యానర్ కట్టిన విషయం తెలిసిందే. ఈ స్థలం విషయంపై ముస్లీంలు శుక్రవారం హుజురాబాద్ ఆర్‌డివోను కలిసి తమ ఆవేదనను తెలియజేయగా శనివారం ఆర్‌డివో హరిసింగ్ షాదీ ఖానాకు కేటాయించిన స్థలాన్ని సందర్శించి ఆ స్థలం కేటాయించిన స్థలాన్ని సందర్శించి ఆ స్థలం ముస్లీంకు కేటాయించిందని నిర్ధారించినట్లు ముస్లీం సోదరులు ఒక ప్రకటనలో తెలిపారు.



హుజురాబాద్ ఆర్‌డివో జమ్మికుంట ఎమ్మార్వో ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 629లో ఐదు గుంటల స్థలాన్ని ముస్లీంల షాదీఖానా కొరకు కేటాయించగా కొంత మంది భూభకాసురులు ఆ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి రంగం సిద్ధం చేసుకుని ఆ స్థలంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో విషయం రచ్చకెక్కింది. దీనితో కంగు తిన్న మైనార్టీలకు హుజురాబాద్ ఆర్‌డివోను సంప్రదించగా వారు శనివారం స్థలాన్ని పరిశీలించి ఈ స్థలం మీకు సంబంధించినదే మీరు నిర్భయంగా ఇక్కడ హద్దులు పాతుకుని షాదీఖానా నిర్మాణం కొరకు ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించినట్లు ముస్లీం సోదరులు ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే స్థలం మొత్తాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని హుజురాబాద్ ఆర్‌డివో హరిసింగ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివోతో పాటు జమ్మికుంట ఆర్ఐ తిరుపతి, జమ్మికుంట పట్టణ ఎస్ఐ యూనిస్ అహ్మద్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల కళాశాలకు లెక్చరర్ల సంఘం అధ్యక్షుడి విరాళం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రం లోని ప్రభుత్వ జూని యర్ కళాశాలకు జూనియర్ కళాశాలల లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కొంక వేణు శనివారం పదివేల రూపాయల విలువ గల బీరువా, ర్యాక్‌ను విరాళంగా అందించారు. 2016 - 2017 విద్యా సంవత్సరంలో ఫుల్ ఆడిషనల్ చార్జీ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వేణు స్వగ్రామం మల్యాల మండలంలోని పోతారం కాగా సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ.... తాను పుట్టి, పెరిగిన మల్యాల మండలంలో ఉన్న ప్రభుత్వ కళాశాలకు విరాళం అందించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా వేణును ప్రభుత్వ జూనియర్ కళాశాల, మల్యాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ పొన్నం లక్ష్మినారాయణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సభ్యత్వాల సేకరణ

## -- స్వీకరించండి క్లబ్‌ను ఆదరించండి

## -- నూతన అధ్యక్షులు రావికంటి నీలకంఠం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యత్వాల సేకరణ జోరుగా కొనసాగుతుంది. వాసవి క్లబ్ 2022 - 23 వ సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు నూతన సభ్యత్వాల సేకరణలో బిజీగా ఉన్నారు. అలాగే పాత సభ్యత్వాల రెన్యువల్ కార్యక్రమం విజయవంతంగా చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రావికంటి నీలకంఠం మాట్లాడుతూ.... ప్రతి ఒక్క వైశ్యుడు వాసవి క్లబ్‌లో సభ్యత్వం తీసుకుని వాసవి క్లబ్ అభివృద్ధి కొరకు పాటుపడాలని వైశ్య కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఏ కార్యక్రమం జరిగిన ముందుండి చేసే ఆర్యవైశ్యులు వాసవి క్లబ్ తరపున కూడా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందడం తెలిసిన విషయమే. వాసవి వనిత క్లబ్ ఆవోపా ద్వారా పట్టణ మండల ప్రజలకు అవసరాలను బట్టి సహాయ సహకారాలు ముందుకు వెళ్తుండడం అది ఒక ఆర్యవైశ్యులకే చెల్లుతుందని చెప్పవచ్చు. ఒకవైపు వ్యాపారంలో ఎంత బిజీగా ఉన్నప్పటికి స్వచ్ఛంధ కార్యక్రమాలకు కూడా సమయం కేటాయిస్తూ అన్నదానాలు, పేదలకు రగ్గులు ఇంకా పలు రకాల సేవలు వైశ్య కమ్యూనిటి ద్వారా వారి సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే వాసవి క్లబ్ నూతన కమిటి ఎన్నిక జరిగిన తర్వాత నూతన సభ్యత్వాల కొరకు అలాగే పాత సభ్యత్వాలు పునరుద్ధరణ కొరకు అధ్యక్షులు రావికంటి నీలకంఠం, ప్రధాన కార్యదర్శి అయితు రమేష్, కోశాధికారి గుడివాడ సతీష్, మాజీ అధ్యక్షులు అయిత సుధాకర్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సభ్యత్వాల సేకరణ జోరుగా సాగుతున్నాయి.

# విద్యార్థిని అభినందించిన జిల్లా విద్యాధికారి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల సాంఘీక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను పట్టణంలోని పొన్నాల గార్డెన్లో శనివారం నిర్వహించారు. ఈ టెస్ట్‌లో సారంగాపూర్ కెజిబివి విద్యార్థిని స్పందన జిల్లా స్థాయిలో (తెలుగు మీడియం) ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థి ప్రతిభ చాటడం పట్ల విద్యార్థి స్పందనను, విద్యార్థికి గైడ్ వ్యవహరించిన ఉపాధ్యాయురాలు సరితను జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు. వారితో పాటు సోషల్ స్టడీస్ ఫోరం అధ్యక్షులు పన్నాల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి హనుమాన్ సాగర్ అభినందించారు.

# 11న జాబ్‌మేళా

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రభుత్వ జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యాసంస్థ పారమిత పాఠశాల సహకారంతో ఈనెల 11న జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ మొండయ్య తెలిపారు. ఎల్ఎండీ కాలనీలోని డైట్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మేళా కొనసాగుతుందని తెలిపారు. ప్రీ ప్రైమరీ నుండి 10వ తరగతి వరకు బోధన చేయగలిగే ఉపాధ్యాయులను ఎంపిక చేస్తామని అభ్యర్థులు అవసరమని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్నవారు మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9490580840నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

# గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించాలని ఎమ్మెల్యే దాసరికి వినతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి కి ఎన్ఎస్‌యుఐ నాయకులు మార్గ సతీష్ గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేసి ఓదెల మండల కేంద్రంలో ఉన్నటువంటి గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించాలని, సరైన పుస్తాకాలు సామాగ్రిని ఏర్పాటు చేయాలని వారికి తెలిపారు. ఈ సందర్భంగా మార్క సతీష్ మాట్లాడుతూ.... మండల కేంద్రంలో తొందరలో గ్రంథాలయానికి పక్కా భవనం నిర్మించాలని లేని యెడల ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని ఎన్ఎస్‌యుఐ నాయకులు మార్క సతీష్ గౌడ్ తెలిపారు.

# యువత క్రీడా సామాగ్రిని అందించిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన యూత్ సభ్యులు కేసీఆర్ సేవా దళం రాష్ట్ర ఉపా ధ్యాక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కూరగాయ వెంటనే స్పందించి క్రీడా సామా గ్రిని అందించాడు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జెట్టి సతీష్ మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళం ద్వారా ఎందరికో ఆర్థిక సహాయం కోరగా,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం చేస్తున్న బొద్దుల లక్ష్మణ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుమ్మడి స్వామి,బొల్లంతయ్య,జెట్టి రాజయ్య,కనకట్ల సత్తయ్య, వేల్పుల గట్టయ్య, గుజ్జుటి సంపత్,జెట్టి నరసింహం,ఆంజనేయులు,సతీష్,కుందేల శ్రీను,సృజనలు పాల్గొన్నారు.

# వేరుశనగ సాగుపై అవగాహన


తిమ్మాపూర్, ప్రభాత వార్త:

వేరుశనగ సాగుపై నుస్తులాపూర్ రైతు వేదికలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ముక్తపల్లె రైతులకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ట్రై కొడెర్మ విరిడి, సూడోమోనాస్ పంపిణీ చేశారు. శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈ యాసంగి వరిలో చేయాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అలాగే ట్రై కోడేర్మావిరిడి వాడే విధానంపై అవగాహన కల్పించారు. ఈ మిత్ర శిలింద్ర వాడి విత్తనం నుంచి కానీ భూమి నుంచి కానీ సోకే తెగుళ్ళను అరికట్టవచ్చని తెలిపారు. శాస్త్రవేత్త మహేష్ మాట్లాడుతూ.... సూడోమోనాస్ ఫ్లోరోసిస్ వాడే విధానంపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి సురేందర్ మాట్లాడుతూ..... రైతులు పిఎస్‌బి వాడే నేలలో ఉన్న భాస్వారంను వినియోగించుకోవాలని తెలిపారు. యూరియా వాడకాన్ని క్రమంగా తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కవ్వంపల్లి పద్మ, ఉప సర్పంచ్ పారిపెల్లి రాజిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి అమరగని స్వామి, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

## -- ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:



పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి ఒక వరంగా మారిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి అన్నారు. శనివారం ఓదెల ఎంపిడివో కార్యాలయంలో 56 మంది లబ్ధిదారులకు 56,06,496 రూపాయల షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ ఆడబిడ్డలకు అండగా ఉండాలని షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఇలాంటి సిఎంకు మనమందరం అండగా ఉండాలని అన్నారు. అలాగే ప్రజలందరికి ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టారని రైతుబంధు, రైతుభీమా, దళిత బంధు, గొర్ల పంపకం స్కీం లాంటివి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపిపి కునారపు రేణుకాదేవి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కావేటి రాజు, టిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, సర్పంచులు, ఎంపిటిసిలు బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, ఆరెల్లి సరోజన మొండయ్య, ఐరెడ్డి కిషన్ రెడ్డి, గుండేటి మధు యాదవ్, అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, గుగులోతు లక్ష్మి వస్త్రం నాయక్, పులుగు తిరుపతి రెడ్డి, పిట్టల సరిత రవికుమార్, అంకం రమేష్, పల్లె ఓదెలు, చిరంజీవి, రమ రాజు, దామోదర్ రెడ్డి, కన్వీనర్ డాక్టర్ సతీష్, బోడకుంట నరేష్, పోలోజు రమేష్, చింతం మొగిళి,వెంకట స్వామి, శ్రీకాంత్ గౌడ్, ఎస్ఎంఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, పోశెట్టి రామినేని సునీల్, సాతురి రాజేశం, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## వైద్యులను అభినందించిన పీఓ

ఉట్నూర్, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి వైద్యులకు సూచించారు. శనివారం ఉట్నూర్ ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని సందర్శించి, తొలి శస్త్రచికిత్స కాన్పు విజయవంతం చేసినందుకు వైద్యులను ఆయన అభినందించారు. అనంతరం శాస్త్ర చికిత్సల వార్డులను సందర్శించి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రానికి చెందిన తల్లి సోంబాయి, బిడ్డ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులను శాలువాలతో పీఓ సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉపేందర్‌జాదవ్, డాక్టర్లు శ్వేత, మమత, నరేందర్, మహేందర్, సతీష్ పాల్గొన్నారు.

## గురు కృప దినోత్సవానికి తరలిరావాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:

44వ గురు కృప దినోత్సవానికి తరలిరావాలని గిరిజన లంబాడి ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నార్నూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ దీక్ష భూమి జాతరకు 28వ రాష్ట్రాల నుంచి బంజార, లంబాడీ ప్రజలు సేవాలాల్ మహారాజ్ భక్తులు, అధికారులు, రాష్ట్ర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర గిరిజన నాయకులు వస్తున్నందున ప్రజలు, ప్రజాప్రతినిధులు లంబాడీ నాయకులు, మహిళలు అధికారులు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 11న కొత్తపల్లి దీక్ష భూమి జాతరకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన లంబాడీల ఐక్యవేదిక జిల్లా ఇన్‌చార్జి చవాన్ సేవాదాస్, నేరడిగొండ మండల ఇన్‌చార్జి రాథోడ్ పాండు, బోథ్ మండల ఇన్‌చార్జి సచిన్, ఉపాధ్యక్షులు అరవింద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మాధ్యమిక విద్యాధికారి సి. రవీందర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని తరగతి గదులను, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. సాధారణ సిలిబస్‌తో పాటు ప్రాక్టికల్ సిలబస్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ ప్రతి రోజు కళాశాలకు విధిగా హాజరు కావాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్, నీట్ సంబంధించిన ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. ధన్‌రాజ్, అధ్యాపకులు రాథోడ్ శ్రావణ్, శ్రీనివాస్, స్వామి, వెంకటేశ్, సీనియర్ అసిస్టెంట్ మల్లేశం, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాబాపూర్‌లో ప్రజల వద్దకు ఆర్టీసీ

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో లక్ష్మణచాంద మండలం బాబాపూర్ గ్రామంలో శనివారం రోజు ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సాయన్న హాజరై మాట్లాడారు. మీరు కోరిన సమయానికే మీ గ్రామానికి బస్సులు నడుతున్నామని, విద్యార్థులు తప్పా ప్రయాణీకులు ఎవరూ బస్సుల్లో ప్రయాణించడం లేదని, ఆటోలను అదుపుచేస్తే గ్రామానికి అదనపు ట్రిప్పులు పెంచుతామని డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. గ్రామంలో అర్హులైన 20 మంది దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు ఇచ్చామన్నారు. విద్యార్థులకు బస్‌పాస్‌లు ఇచ్చామని, ప్రయాణీకులు మాత్రం బస్సుల్లో రావడం లేదని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, సుఖవంతంగా ఉంటుందని, ఆర్టీసీని ఆదరించండని, ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీవిద్య, విడిసి సభ్యులు గ్రామ ప్రజలు ఆర్టీసీ సిబ్బంది ఎల్.నర్సయ్య టివి రమణ తదితరులు పాల్గొన్నారు.

## కరువు భత్యం విడుదల చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న మూడు లక్షల ఉద్యోగ, ఉపా ధ్యాయులకు, రెండున్నర లక్షల మంది పెన్షనర్లకు జనవరి 1, 2023 వరకు నాలుగు విడతల కరువు భత్యం రాష్ట్ర ప్రభుత్వ బకాయి పడిందని, పెరిగిన ధరలు, కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే కేంద్రం ప్రకటించిన మూడు విడతల డీఏ పదశాతంకు అనుగుణంగా 9.1శాతం డీఏను వెంటనే ప్రకటించాలని రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయ ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నల్ల రత్నాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్నిడిమాండ్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వర్తింప చేయాల్సిన రెండు పీఆర్‌సీ గడువు జూలై 1, 2023 సమీపిస్తున్నందున పీఆర్‌సీ పై కసరత్తు చేయుటకు కమిటీని ఏర్పాటు చేసి డిసెంబర్ 2023 ఎన్నికలకు ముందు పీఆర్‌సీని అమలు చేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు పదోన్నతులు, 2015 సంవత్సరంలో ఇవ్వడం జరిగిందని, పదోన్నతులు ఇచ్చి ఏడు సంవత్సరాలు గడిచిందన్నారు. వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, అలాగే నాలుగు సంవత్సరాలుగా బదిలీలు జరగనందున బదిలీలను, భార్యభర్తల అంతర జిల్లా బదిలీలను చేపట్టాలని కోరారు.

## ఓయూ విద్యార్థులకు టీఎస్పీఎస్సీ ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన సదస్సు రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ద్వారా గ్రూప్ 1, 2,3,4 జేఎల్, డీఎల్‌తో పాటు హాస్టల్ వార్డెన్స్ డిప్యూటీ డీఈఓ మిగితా ఉద్యోగాలపై ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింత గణేష్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర 133లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఓయూ జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ మాట్లాడారు. నిరుద్యోగుల చిరకాల స్వప్నం ఉద్యోగాల ప్రకటన. ఈ ఉద్యోగాల ప్రకటన కోసం నిరంతరం పోరాటం చేసిన ఓయూ జేఏసీ, జోనల్ ఇష్యూ పరిష్కారం కోసం రాష్ట్రపతిని, టీఎస్పీఎస్సీ ఉద్యోగాల కోసం రాష్ట్ర గవర్నర్‌ను కలిసి ఉద్యోగ ప్రకటనల ఆవశ్యకతను వివరించామన్నారు.

## 10న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

ఉట్నూర్,ప్రభాతవార్త:



ఈనెల 10న ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్‌సీ హాల్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం కోసం ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ విజయవంతం అయ్యేలా సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

## ప్రవేశ పరీక్ష గోడ ప్రతుల విడుదల

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో పీఓ చాంబర్‌లో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్ష గోడప్రతులను ఐటీడీఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిత, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త



## త్వరలో అంబేద్కర్ సంఘం ఎన్నికలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నికలు త్వరలో నిర్వహిస్తామని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన కోర్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే ఉత్తం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ పదవి కాలం ముగుస్తున్న తరుణంలో త్వరలో కొత్త కమిటీకి సంబంధించిన ఎన్నికల తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దళిత సంఘం నాయకులు సోమోరే నాగోరావ్, చత్రుగన్, జీవనే, సోన్ కాంబ్లే, బాబా సాహెబ్, గాయక్వాడ్ దిలీప్, కాంబ్లే కొండిబా, అతిష్, బాలేరావ్, భాస్కర్, బాబా, వాఘ్మారే జీవన్ పాల్గొన్నారు.

## బాబా చూపిన మార్గాన్ని అనుసరించాలి

### -పీఏపీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

సంత్ భగవాన్ బాబా చూపిన మార్గంలో నడవాలని పీఏసీఎస్ చైర్మన్



డోంగ్రే మారుతి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని భగవాన్ బాబా వర్ధంతిని జరుపుకున్నారు. ముందుగా పలువురు భగవాన్ బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు తేవడానికి భగవాన్ బాబా ఎనలేని కృషి చేశారన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో వంజారి సంఘం పెద్దలు ముస్లే కేశవ్, మారుతి మహారాజ్, ముండే రాజేశ్వర్, ముండే బాబు, మాజీ ఎంపీపీ కనక తుకారాం, గాయక్వాడ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాగోబా జాతరకు ఏర్పాట్లు చేయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రంలోనే రెండో గిరిజన జాతరగా పేరు గాంచిన నాగోబా జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఉట్నూర్ ఆర్‌డీఓ కదం సురేష్ సూచించారు. శనివారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగోబా జాతరను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈనెల 21 నుంచి జరగనున్న నాగోబా జాతరలోని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి వసతితో పాటు మరుగుదొడ్లు, స్నానపు గదులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ముంజం సోము, గ్రామ సర్పంచ్ మెస్రం రేణుక, నాగనాథ్ పాల్గొన్నారు.

# భాజాపా అధికారమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అధికారమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపుకోసం కృషి చేయాలని అసెంబ్లీ పాలక్ వెంకటరమణరెడ్డి అన్నారు. శనివారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆర్కె కన్వెన్షన్ హాల్‌లో భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాగారి వర్చువల్ సమావేశం, శక్తికేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా నిర్మల్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు కృషిచేయాలని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రబారి నాయుడు ప్రకాష్, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, పార్లమెంట్ కన్వీనర్ అ య్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, సీనియర్ నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ సబ్ జైలులో ఖైదీ మృతి

**- పోలీసులపై అనుమానాలు వ్యక్తంచేసిన కుటుంబ సభ్యులు**

**- జిల్లా కలెక్టరేట్ ముందు రోడ్డుపై ధర్నా, రాస్తారోకో చేసిన కుటుంబసభ్యులు, గ్రామస్థులు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*





నిర్మల్ జిల్లా కేంద్రంలోని సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్న ఖైదీ సతీష్ (25) శనివారం రోజు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న లక్ష్మణచాంద మండలం పీచర గ్రామానికి చెందిన మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు నిర్మల్‌కు చేరుకుని పోలీసులపై అనుమానాలు ఉన్నాయని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నా రా స్తారోకో నిర్వహించారు. మృ తుడు సతీష్‌ను పోలీ సులు కొట్టి చంపారని వారు ఆరోపించారు. ఈ విషయమై సోన్ సీఐపై పలు అనుమానాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో మృతుడి తమ్ముడికి పోలీసులు ఫోన్‌చేసి మీ అన్నకు అనారోగ్యంగా ఉందని ఆసు పత్రికి తీసుకువెళ్తున్నామని చెప్పారన్నారు. ఉదయం 6 గంటలకు సతీష్ మృతిచెందాడని మృతుడి తమ్ముడికి ఫోన్‌చేసి తెలిపారన్నారు. మృతుడి భార్యను పోలీసులు పిలిపించుకుని తెల్లకాగితంపై సంతకం చేయించుకున్నారని వారు పేర్కొన్నారు. సోన్ సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఆందోళన చేశారు. సిఐ వచ్చే వరకు కదిలేది లేదని భీష్మించుకుర్చున్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు డీఎస్పీని ప్రశ్నించారు. మృతుడు సతీష్ అనారోగ్యంతో ఉంటే ఆసుపత్రికి తీసుకువెళ్లకుండా ఏం చేశారని డీఎస్పీపై మండిపడ్డారు. తన కుమారుడికి ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని తల్లితండ్రులు వాధించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వం నుంచి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. లేనియెడల అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఉద్యమం చేపడ్తామన్నారు. మృతుడికి భార్య, ఒక సంవత్సరం బాబు ఉన్నాడు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని అధికారికి వినతిపత్రం అందజేశారు.

# నిర్మల్ వార్త

## అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన కమిటీ సభ్యులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



డీపీఆర్‌వో వైఖరిని నిరసిస్తూ శనివారం రోజున డీపీఆర్‌వో కార్యాలయంలో నిర్వహించిన అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని కమిటీ సభ్యులు బహిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ డీపీఆర్‌వో రెండవ విడత అక్రిడేషన్ కార్డుల జారీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 124 కార్డులను జారీ చేయాలని తీర్మాణించినప్పటికీ కేవలం 64 అక్రిడేషన్ కార్డులు మాత్రమే మంజూరు చేశారని, మిగతా 60 కార్డుల కొరకు మళ్లీ సమావేశాన్ని నిర్వహించడం ఎందుకని, డిపిఆర్‌వో వైఖరి నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇందులో కమిటి సభ్యులు కొండూరి రవీంధర్, రామ్ మహేష్, దేవిదాస్, అల్లం అశోక్‌లు ఉన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లతో కలిసి 2023



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాదిహామీ పథకంలో సాంకేతిక సహాయకుల పాత్ర ఎంతో ముఖ్యమైందని, చాలా కష్టపడి పనిచేయాలని, మన జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో విజయలక్ష్మి, ఏపిడి ప్రసాద్, సూపరిండెంట్ శ్రీనివాస్, సుధాకర్, గంగా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన శిశుమందిర్ విద్యార్థి

*ముధోల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంఘీక శాస్త్రం టాలెంట్ టెస్ట్‌లో ముధోల్ మండలం కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సంగోల్ల జ్యోతి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకుల చేతులమీదుగా మోడల్ ప్రశంసాపత్రం, ప్రైజ్‌మనీ అందుకున్నారు. ఎంపికైన విద్యార్థి ఈనెల 19వ తేదిన హైదరాబాద్‌లో జరిగే టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ట్యాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థినికి పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, ఆచార్యులు విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

*కౌటాల,ప్రభాతవార్త :*



కౌటాల మండల కేంద్రంలోని విద్యావరునుల కేంద్రంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఐటిడిఏ డైరెక్టర్ కుమురం మాంతయ్య, ఎంపీపీ బసర్కర్ విశ్వనాథ్, కౌటాల నోడల్ అధికారి గావుడే హన్మంతు, జిల్లా గౌరవ అధ్యక్షుడు గొడం నానాజిలు పాల్గొని నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల తిరుపతి, జిల్లా కోశాధికారి నైతం సాయినాథ్, మహిళా అధ్యక్షుడు గట్టు సుశీల, కౌటాల మండల కార్యదర్శి పెందోర్ అశోక్, ఉపాధ్యాయులు అంతయ్య, దేవయ్య, రాములు, విజయ్, నందారం, ప్రదీప్,రావూజి, మధుకర్, శ్యామ్‌రావు, పరమేశ్వర్, దసురు, సంజయ్, రమేష్, విజయ్, సదాశివ్, శైలజ, భాగ్యలక్ష్మి, సరోజ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌వి మండల కమిటి ఎన్నిక

*దహెగాం,ప్రభాతవార్త :*

దహెగాం మండలంలోని రైతు వేదికలో బీఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిల ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్‌వి నూతన కమిటిని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల నూతన అధ్యక్షులు కంబాల నరేందర్, ఉప అధ్యక్షులు పోతురాజుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కొలపురి రవి, కోశాధికారి ఇపటి ప్రవీణ్, సలహాదారులు రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాసిక తిరుపతి, కమిటి సభ్యులు ఉన్నారు.

## గంగాజలం కోసం మైళ్లదూరం

**- 7వ రోజు లేండిజాలకు మహాపాదయాత్ర**

**- నేడు మేస్రం వంశీయుల జైనూర్‌లో బస**

**- 10న హాసితన మడుగులో గంగాపూజ**

*జైనూర్,ప్రభాతవార్త :*

రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి గాంచిన నాగోబ మహాపూజ కోసం పవిత్రమైన గంగాజలం సేవకరణకు గోదావరి హస్తిన మడుగుకు బయల్దేరిన మేస్రం వంశీయుల పాదయాత్ర జైనూర్ మండలానికి



చేరుకుంది. శుక్రవారం రాత్రి మండలంలోని లేండిజాలకు చేరుకుని మేస్రం వంశీయులకు గ్రామస్థుళు ఘన స్వాగతం పలికారు. పాదయాత్రగా వచ్చిన అతిథులు గ్రామ పొలిమేరలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ మహిళలు ఆదివాసి సాంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించి అథితి మర్యాదలు అందించారు. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. శనివారం ఉదయం ఎంపిపి కుమ్ర తిరుమల గ్రామ ప్రధాన కటోడ మెస్రం కోసు, పటాడి దాదారావు, కోత్వాల్ తిరుపతి, బాదిరావు, అంబాజిరావు, భీంరావులు గంగాజల సేకరణకు సాగనంపారు. ఈ పాదయాత్ర జైనూర్ మండలంలోని గౌరి గ్రామానికి చేరుకుంది. సాయంత్రం వరకు గౌరీలో ఉండి అక్కడి నుండి జైనూర్‌కు బయల్దేరారు. శనివారం రాత్రి జైనూర్‌లో బస అయి ఆదిఆరం ఉదయం లింగాపూర్ మండలం గుమ్నూర్‌కు బయల్దేరనున్నారు.

# విద్యార్థులకు అల్పాహారం పంపిణి చేయడం అభినందనీయమం

## - ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త:

శ్రీ సత్యసాయి అన్నపూర్ణట్రస్టు ముద్దెనాహల్లి కర్ణాటక ఆధ్వర్యంలో విద్యార్థులకు



ఉదయం పూట అల్పా హారం పంపిణి చేయడం అభినందనీయమని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలలో శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం పంపిణి కార్యక్రమాన్ని ట్రస్టు కార్యదర్శి ఆనంద్ కడాలితో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రతీ రోజు పాఠశాలకు వచ్చి సత్య సాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో ఎ౦ం పిణి చేస్తున్న అల్పాహారం బెల్లంతో కూడిన రాగి జావ విద్యా ర్థులకు అందించి శక్తి వంతులుగా తయారు చేసి మంచి విద్యను అందించి మెరుగైన ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయు లు కృషి చయా లని అ న్నారు. పాంశా లలోని 1 నుండి 10వ తరగతి విద్యా ర్థులకు అల్పాహారం అంది ంచడం అబి ,నంద నీమని అన్నారు. విద్యా ర్థులకు దాతల సహ కారంతో లేదా తన వంతుగా స్టీల్ గ్లాసులు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. వి ద్యా ర్థుల ఆరోగ్యాన్ని మెరు గుపరిచేందుకు రాగి జావ ఎంతో దోహదపడుతుందని విద్యా ర్థులు సద్వినియోగం చేసుకుని మంచిగా చదువుకోవాలని అన్నారు. అంతకు ముందు పాఠశాలకు వచ్చి న ఎమ్మెల్యే కోనేరు కోనప్పను విద్యార్థులు,




ఉపాధ్యాయులు స్వాగతి పలికారు. ఈ కార్య క్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, మండల విద్యాధికారి భిక్షపతి, ప్రాంతీయ సమన్వయ కర్త శ్రీకాంత్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమన్వయ కర్త బట్టు మల్లేషం, మురళి, లక్ష్మణ్, ప్రధా నోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, శ్రీని వాస్‌రావు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల 5న దివ్యాంగుల కొరకు ప్రత్యేక గ్రీవెన్స్‌డే

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతీనెల 5వ తేదీన ప్రత్యేకంగా గ్రీవెన్స్‌డే నిర్వహించి దివ్యాంగ దరఖాస్తుదారుల నుండి ఆర్జీలు స్వీకరించి సంబంధిత అధికారుల సమన్వయంతో ప రి ష్ క రి ం చ్ డ ం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. లూయిసన బ్రెయిలీ 214వ జన్మదినాన్ని పుస్కరించుకొని శనివారం జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి హాజరై దివ్యాంగులతో కలిసి కేక్‌కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల కొరకు ప్రతీనెల 5వ తేదిన ప్రత్యేకంగా గ్రీవెన్స్‌డే నిర్వహించడం జరుగుతుందని సదరం సర్టిఫికెట్‌లో ఉన్న అర్హులైన దివ్యాంగులకు పెన్షన్లు అందించడం జరుగుతుందని, బ్యాంకు రుణాలు, ఉపాధి హామీ పథకం పనులు, రెండు పడక గదుల ఇంట్ల పథకంలో అర్హులైన దివ్యాంగులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైకల్య శాతం తక్కువగా ఉన్న వారిక స్వచ్ఛంద సంస్థలతోకలిసి మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు బస్సు పాసులు, కావలసిన పరికరాలు అందించేందుకు కృషిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సావిత్రి , డీపీఎం యశోధ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల టాలెంట్ టెస్ట్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిస్థాన్ వారి సౌజన్యంతో జిల్లా సాంఘీక శాస్రతం ఉపాధ్యాయల ఫోరం తరపున శనివారం జిల్లా వ్యాప్తంగా కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశ్యాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొని ట్యాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృషిచేస్తున్నారని స్వచ్ఛందంగా టాలెంట్ టెస్టులు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అదే విధంగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు మంచిగా చదువుకుని పదో తరగతి, ఇంటర్మీడియెట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. అనంతరం జిల్లా విద్యాధికారి అశోక్



మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత బయటకు తీసుకురావడానికి టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని అన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభక కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిక్షల విభాగం అధికారి మిర్యాల ఉదయబాబు, మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి, జిల్లా సోషల్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గుల్లపల్లి రవిశంకర్,జరుపుల లాలాజీ, గౌరవ అధ్యక్షులు సత్య నారాయణ, ఏటుకూరి శ్రీనివాస్‌రావు, పూర్ణచ ందర్‌రావు, మామిడిపల్లి రాధాకృష్ణ, ఎనగంటి బిక్షపతి, కటకం మధూ కర్, నజీర్ అహ్మద్, ఆడె సింధుజ, సాదు, రాజేం దర్, ఒరగంటి గంగా రాం,జి. శ్రీనివాస్, రవీందర్ యాదవ్, ప్రకాష్, నాగమణి, విజయలక్ష్మి, పద్మజ, పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, తదిరతులు పాల్గొ న్నారు.

# కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :

పెంచికల్‌పేట్ మండలంలోని మొట్లగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాకులు రామగిరి అశోక్ తండ్రి ఇటీవల మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. వారి వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు బండి చెలం, చౌరది శ్రీను, ఎస్‌కె బాబు, తోరె బాపురావు, బండి మహేష్, రామన్న ఉన్నారు



# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## కల్వర్టు పనులు ప్రారంభం

బెజ్జూర్,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని అందుగుల గూడ గ్రామంలో శనివారం ఒక లక్ష రూపాయల నిధులతో నూతన కల్వర్టు నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంబించారు. ఈ సందర్బంగా టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలందరికి సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పనులను ప్రారంభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు బషరత్ ఖాన్, సర్పంచ్ కుమ్రం హన్మంతు, పీఏసీఎస్ చైర్మన్ ఓంప్రకాష్, బారాస పార్టీ మండల అధ్యక్షుడు సకారాం, మాజీ సహకారా సంఘం చైర్మన్ డోకె వెంకన్న, ఉప సర్పంచ్ తలండి ఈశ్వర్, గ్రామ పెద్దలు ఎర్మ నారాయణ, మాడే రాజేశ్వర్, కొడప శ్రీనివాస్, సిడం నీలయ్య, సడ్మెక లచ్చయ్య, నాయకులు మంజూర్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



దహెగాం,ప్రభాతవార్త :

పేకాట స్థావరాలపై దాడిచేసి ఆడుతున్న వారిని పట్టుకున్నట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని హత్తిని గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరాలపై దాడిచేసి 10 మందిని పట్టుకుని వారి వద్ద నుండి 24,800 రూపాయలను, 5 ద్విచక్ర వాహనాలను, మూడు చరవాణిలను స్వాధీనం చేసుకొని 10 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## బైక్‌పై నుండి పడి వృద్ధురాలు మృతి

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని పాపన్‌పేట్ గ్రామానికి చెందిన తొర్రెం బానక్క (65) అనే వృద్ధురాలు బైక్‌పై నుండి పడి మృతిచెందింది. మృతురాలు శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లడానికి రౌతు కిరణ్ అనే వ్యక్తిని లిఫ్ట్ అడిగి బైక్ పై వెళ్తుండగా రోడ్డుపై గుంతలు ఉండడంతో బైక్‌పైనుండి జారి కింద పడింది. దీంతో ఆమెను కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు శనివారం మృతురాలి కొడుకు సాంబయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## నేడు జిల్లాకు రాష్ట్ర అటవీశాఖ మంత్రి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

రాష్ట్రంలో కంటి సమస్యల లేకుండా ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఈనెల 18వ తేదీన ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర, అటవీ, పర్యావరణ, దేవాదాయ, న్యాయ,శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి హాజరవుతున్నట్లు అడిషనల్ పీఎస్ టు మినిస్టర్ కె. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8న మధ్యాహ్నం 1.30 గంటలకు జిల్లాలోని జనకాపూర్ తాటియ గార్డెన్స్‌లో సన్నాహక కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొనాలని సూచించారు.

# మంచిర్యాల వార్త

## కార్మికుల నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన తెలంగాణ బీసి జాగృతి

మంచిర్యాల, ప్రభాతవార్త

శనివారం రోజు శాలివాహన 6 మెగావాట్ల బయోమాస్ పవర్ ప్లాంట్ కార్మికులందరు కార్మిక సంఘం అధ్వర్యంలో మంచిర్యాల అంబెడ్కర్ చౌరస్తాలో నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. తెలంగాణ బీసి జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు మడుపు రామ్‌ప్రకాష్, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, యువజన అధ్యక్షుడు మంచాల సదానందం, కోశాధికారి సల్ల విజయ్, సహాయ కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్, వెన్నంపల్లి రవీందర్, మంచిర్యాల శాలివాహన కార్మికులకు సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల, రంగపేట రోడ్డులో శాలివాహన 6 మెగావాట్ల పవర్ ప్లాంట్ నిర్మించి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడం జరిగింది. గత ఏడాది 2022వ సంవత్సరం డిసెంబర్ 6న ప్రభుత్వంతో శాలివాహన పవర్ ప్లాంట్ చేసుకున్న పవర్ పర్చేస్ అగ్రిమెంట్(పి.పి.ఏ)20 సంవత్సరాల పాటు చేసుకున్నారు. ఈ యొక్క అగ్రిమెంట్ 2022 డిసెంబర్ నెల 6వ తేదితో ముగిసింది. గత ఇరవై సంవత్సరాల క్రితం అతి తక్కువ ధరలకు భూములను తీసు కొని



శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని చెప్పి ఇప్పు డు భూముల ధరలు అకాశాన్ని అందటంతో ఈ యొక్క కంపెనీ భూ ములను రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు అమున్మకొని కోట్లు ఘటించుకోవాలని చూస్తున్నారు. అదే విధంగా ఈ యొక్క కంపెనీలో సుమారుగా 200 మంది కార్మికులకు పైగా ఈ యొక్క కంపెనీలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కావున ఈ సమస్య పై తెలంగాణ ప్రభుత్వం స్పందించి శాలివాహన పవర్ ప్లాంట్‌కు మరో 10సంవత్సరాల పాటు పి.పి.ఏ.ను పొడిగించి పవర్ ప్లాంట్ కార్మికులను ఆదుకొవాలని తెలంగాణ బీసి జాగృతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించిన టీయూడబ్ల్యూజే నాయకులు

లక్షెట్టిపేట,ప్రభాతవార్త:

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సిపాలిటిలోని ఆర్అండ్‌బి అతిది గృహం ఆవరణలో హైదరాబాద్‌లో జరిగే 143 పదవ ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించిన టి.యు.డ.బ్ల్యూ.జే. నాయకులు ఆవిష్కరించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ద్వితీయ రాష్ట్ర మహాసభలు ఇండియన్ జర్నలిస్ట్ 10వ ప్లీనరీ ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరగనున్నాయని ఈ సందర్బంగా ఛలో హైదరాబాద్ పోస్టర్లను స్థానిక మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పాడేటి శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కమిటీ టి.యు. డ.బ్ల్యూ.జే నాయకులతో పాటు మున్సి పల్ కౌన్సిలర్‌లు చాతరాజు రాజన్న, మెట్టు రాజు క ళ్యాణి, కో ఆప్షన్ సభ్యు లు నూనె ప్రవీణ్, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నా రం మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొ న్నారు. ఈ సందర్బంగా ఐజేయు నుండి జిల్లా ఉపాధ్యక్షులు చింత అభినయ్ టి.యు.డ.బ్ల్యూ.జె 143లో చెరి సభ్యత్వం తీసుకున్నారు. వారికి మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు స్వాగతం పలికి సభ్యత్వాన్ని అందించారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయుని వితరణ

### - ఐఐటి పుస్తకాలు బహుకరించిన రాజమౌళి

బెల్లంపల్లి , ప్రభాతవార్త:



సహాయం చేసే గుణం ఉండలేకానీ ఎప్పుడైన, ఏ రూపంలోనైనా చేయవచ్చునని నిరూపించాడు ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు. మంచిర్యాల జెడ్పిహెచ్‌యుఎస్ లో గణిత ఉపాధ్యాయునిగా పని చేస్తున్న బొమ్మెర రాజమౌళి బెల్లంపల్లిలోని తన మిత్రుడు ప్రమోద్ కుమార్ ద్వారా స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ లైబ్రరీకి 10వేల రూపాయాల విలువ చేసే జేఈఈ,ఐఐటి పుస్తకాలను అందజేశారు. ఇట్టి పుస్తకాలను శనివారం బెల్లంపల్లి మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కళాశాల లైబ్రేరియన్ యం.డి కౌసర్‌కు ఆయన మిత్రుడు ప్రమోద్ కుమార్ ప్రిన్సిపల్ ఐనాల సైదులు సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఐనాల సైదులు, వైస్ ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు మిట్టా రమేష్, శ్రీరామ వరమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీయూటిఎఫ్ కాలశూచిక ఆవిష్కరణ

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :

పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో టీయూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమ్రం భీం జిలాఙ్లా సహ అధ్యక్షులు భానుప్రకాష్ మాట్లాడుతూ 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వారి జిల్లాకు వెంటనే పంపించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అప్పాజి గణేష్, గౌరవ అధ్యక్షుడు శ్రీధర్, సహ అధ్యక్షురాలు సుజాత, మండల కార్యదర్శి శేఖర్, సభ్యులు సమ్మయ్య, భారతి, సాదియ భారతరత్న, సంతోష్, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

### - మండల వ్యవసాయాధికారి రామకృష్ణ

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



వరినారుమడిని కాపాడుకోవడం కోసం రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరెగూడ, మోసం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో వరినారు మడులను పరిశీలించి నారుమడుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రస్తుతం తగ్గుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వరినారు మడిని కాపాడుకునేందుకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాయంత్రం సమయంలో నీరు పెట్టి ఉదయం తీసివేసి తిరిగి కొత్త నీరు పెట్టాలని సూచించారు. నారు మడుల్లో కోళ్ళ, పశువులు, గొర్రెల ఎరువులు లేదా వర్మీకంపోస్టు వేయడం వల్ల నారు తొందరగా పెరగడంతో పాటు చలి తీవ్రతను తట్టుకుంటుందని తెలిపారు. రాత్రి ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తగ్గినప్పుడు చలి తీవ్రత పెరిగి నారు ఎర్రబడటం, జరిగ్గా ఎదగక పోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా రైతులు వరిలో డీఏపికి బదులుగా బీఎస్‌బిని వాడాలని, ఒక డీఏపికి బదులు బీఎస్‌బి ఉపయోగించి భూమిలో నిర్వ ఉన్న డీఏపిని బయటకు తీయాలని కోరారు. ఎలాంటి సస్యరక్షణ చర్యలు, చీడపీడల విషయంలో వ్యవసాయాధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

## బెల్లంపల్లి భారతీయ జనతా పార్టీ బూత్ మహా సమ్మేళనం

బెల్లంపల్లి, ప్రభాతవార్త:



బెల్లంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ అధ్యక్షతన బెల్లంపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పోలింగ్ బూత్ కార్యకర్తల మహా సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్, బెల్లంపల్లి నియోజకవర్గ పాలక్ కౌశికహరి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మునింద రమేష్, నియోజకవర్గ ప్రబారి (ఇంచార్జి)సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు. వర్చువల్‌గా 119 నియోజకవర్గాలలో ఒకేసారి డిజిటల్ స్క్రీన్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, మాజి ఎంపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులతో పార్టీ సంస్థాగత విషయాలు పార్టీ బూత్ స్థాయిలో బలోపేతం కోసం వర్చువల్ మీటింగ్‌లో కార్యకర్తలకు చర్చించి దిశా నిర్ధేశం చేయడం జరిగింది.

## డగ్స్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన ఫార్మసిస్ట్ అసోసియేషన్ నాయకులు


మంచిర్యాల, ప్రభాతవార్త:

ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా సభ్యులు మంచిర్యాల జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించారు. మంచిర్యాల జిల్లాలో మందుల షాపుల్లో రిజిస్టర్ ఫార్మసిస్ట్ లేకుండానే మందులు అమ్ముతున్నారని వారి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన సానుకులంగా స్పందించినట్లు తెలిపిరు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సుధమల్ల చిలుకన్న(చిన్న), అజ్మీర ధనరాజ్, ఇనుముల వెంకటేష్, రాజేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా కస్తూరి సత్యనారాయణ

కౌటాల,ప్రభాతవార్త :

కౌటాల మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కస్తూరి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా



నియమితులయ్యారు. సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి కస్తూరి సత్యనారాయణను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ హైదరాబాద్‌లోని గాంధీ భవనంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టి నాయకులు, తదితరులు ఉన్నారు.

# రామగుండం కమీషనరేట్‌లో పని చేసే అవకాశం రావడం తనకెంతో సంతోషాన్ని ఇచ్చింది

- శాంతి భద్రతల పరిరక్షణ అదుపులో ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం
- మల్టీజోన్ I ఐజిపిగా బదిలీపై వెళ్లిన రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి
- ఘనంగా వీడ్కోలు పలికిన రామగుండం పోలీస్ కమీషనరేట్ అధికారులు, సిబ్బంది



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 16 నెలల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో పని చేసే అవకాశం రావడం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పని చేసిన మధుర స్మృతులతో బదిలీపై వెళ్లడం ఆనందంగా ఉందని మల్టీజోన్ 1 ఐజిపిగా బదిలీపై వెళ్లిన రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మల్టీజోన్ 1 ఐజిపిగా బదిలీపై వెళ్లిన రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డికి రామగుండం పోలీస్ కమీషనరేట్ అధికారులు, సిబ్బంది ఘనంగా శనివారం వీడ్కోలు పలికారు. రామగుండం కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు కార్యక్రమం సందర్భంగా సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డికి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొని గజమాలతో సన్మానం చేసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షణ, లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా అదుపులో ఉన్నప్పుడే చాలా పరిశ్రమలు ఏర్పాటు చేస్తారని, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, అందరికీ ఉపాధి దొరుకుతుందని, అప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో ఉన్న సింగరేణి, పవర్ ప్లాంట్స్, ఇతర ఫ్యాక్టరీలలో, ఇతర ప్రాజెక్ట్‌ల విషయంలో ఎలాంటి సమస్య లేకుండా లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా చూడగలిగామని అన్నారు. ప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతోపాటు తన ఆదేశాల ప్రకారం క్రమశిక్షణతో, అంకిత భావంతో సమష్టిగా కృషి చేసినందుకు పేరుపేరుగా హోంగార్డ్స్ ఆఫీసర్స్ నుంచి ఉన్నతాధికారుల వరకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిసిపిలు రూపేష్, అఖిల్ మహాజన్, ఎసిపిలు మహేష్, గిరి ప్రసాద్, సారంగపాణి, మోహన్, తిరుపతి రెడ్డి, నరేందర్, బాల్‌రాజ్, ఉపేందర్, వెంకటేశ్వర్ రావు, సుందర్ రావు, ఎఓ నాగమణి, సూపరింటెండెంట్స్, సిసి శ్రవణ్ కుమార్, రెండు జిల్లాల పరిధిలోని సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# టీఎన్జీవో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి టిఎన్జీవోల సంఘం 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవోలు జిల్లా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల నిరంతర కృషి వలననే జగిత్యాల జిల్లా అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్నదని,అలాగే ఉద్యోగుల సంక్షేమం కోసం టిఎన్జీవోల సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని కొనియాడారు.తదుపరి ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అమరేంధర్‌రెడ్డి, షాహిద్‌బాబు, రవిచంద్ర, రవీంధర్, ముదాం రవి, శ్రీనివాస్ స్వామి, రాజేంధర్, రవికుమార్, సుగుణాకర్, మధుకర్, హరిప్రసాద్, సునిత్, మమత, శైలజ, విజయ్ కుమార్, పూర్ణచందర్, గణేష్, మహేష్, యషస్వి, గంగా భవాని పాల్గొన్నారు.

# పారమిత పాఠశాల వార్షిక ఆర్ట్ ఎగ్జిబిసన్‌ను సందర్శించిన జిల్లా విద్యాధికారి



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో రెండు రోజుల పాటు జరిగిన వార్షిక ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను శనివారం జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు హాజరై సందర్శించారు. పారమిత పాఠశాలలో వార్షిక ఆర్ట్ ఎగ్జిబిషన్ 100 లాంగ్వేజేస్ అఫ్ పారమిత చిల్డ్రన్ అనే శీర్షికతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిత్రించిన 1339 చిత్రాలను చూసి వాటిలో ఉత్తమంగా చిత్రించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు మాట్లాడుతూ... పారమిత విద్యా సంస్థలు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ విధంగా వైవిద్యమైన కార్యక్రమాలను ప్రోత్సహించినందుకు పాఠశాల చైర్మన్ డాక్టర్ ప్రసాద్‌రావును ప్రశంసించారు. పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులచే చిత్రించబడిన కళాకృతులను ప్రదర్శించారు. వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు రెండు వేల మంది విద్యార్థులు ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను చూసి ఆనందించారు. పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్‌రావు, డైరెక్టర్స్ అనూకర్‌రావు, ప్రసూన, వియుఎం ప్రసాద్, వినోద్‌రావు, ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒబులాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు

- హాజరైన అదనపు కలెక్టర్ సత్యప్రసాద్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** రెవెన్యూ భూ సమస్యలకు సత్వర పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు తంగళపల్లి మండలంలోని ఒబులాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెవెన్యూ సదస్సులో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి, భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ ఆవరణలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. క్షేత్ర స్థాయిలో విచారణ చేసి భూ సమస్యలు లేకుండా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ సదానందం, ఆర్ఐ మధు, సర్పంచ్ నందగిరి నరసయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటి వెళ్ళి వివరించండి

- రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి
- పోలింగ్ బూత్ స్థాయి పటిష్టంగా పని చేయాలి - బోయినపల్లి ప్రవీణ్‌రావు



**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:** కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటి వెళ్ళి వివరించి కెసిఆర్‌ను గద్దె దించాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. శనివారం కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్ అధ్యక్షతన బిజెపి బూత్ కమిటి మహా సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీళ్ళు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనలో బంధీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదేండ్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, మోసపూరిత హామీలు వాగ్దానాలతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కెసిఆర్ ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం అసన్నమైందని, అందులో భాగంగా బూత్ స్థాయిని మరింత బలోపేతం చేసి ప్రభుత్వ తీరును ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి కార్యాచరణతో ముందుకు వెళ్ళాలన్నారు. ఆనాడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ నేడు అప్పుల కుప్పగా మారిందన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ అనాలోచిత విధానాలు నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ది పొందడానికి మోసపూరిత హామీలు, వాగ్దానాలతో తెలంగాణ ప్రజానికాన్ని నమ్మించి మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నెంబర్ వన్ స్థానంలో ఉందని ఊదరగొడుతున్నారే తప్పా ఆచరణలో అందుకు భిన్నంగా ఉందన్నారు. దౌర్జన్యాల్లో నెంబర్ వన్, ప్రజలను కలుసుకోకుండా ఉండటంలో నెంబర్‌వన్, ప్రభుత్వపరమైన ఆస్తులను ఆక్రమించుకోవడంలో నెంబర్ వన్, దళితులకు ఏనాడో ఇచ్చిన భూములను గుంజుకోవడంలో నెంబర్ వన్, ధరణి అని పెట్టి తన భూములు ఉంటాయో పోతాయో బెంగ పడేలా చేయడంలో నెంబర్ వన్ స్థాయికి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వదేనన్నారు. ఒడ్డు ఎక్కేదాకా ఓడ మల్లన్న, ఒడ్డు ఏక్కాక బోడ మల్లన్న అనేది కెసిఆర్ విధానంగా మారిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మన బ్రతుకులు ఎక్కడ కూడా మారలేదని, రెక్కల కష్టమే మిగిలిందని ఆ బాధలే మిగిలాయి తప్ప బాగు పడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీ, ఉచిత ఎరువులు, నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు, కెజి టు పిజి, దళితులకు మూడు ఎకరాల భూమి, అసెంబ్లీ నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి, మండలానికి ముప్పై పడకల ఆసుపత్రి, 24 గంటల విద్యుత్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి లాంటి అనేక హామీలను అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ప్రజావ్యత విధానాలను అవలంభిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలని, ముఖ్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను బూత్ కమిటి సభ్యులు ప్రతి ఇంటికి తీసుకెళ్లడానికి నేటి నుండి తగిన కార్యాచరణతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి మోడి ప్రభుత్వం దేశ భద్రత, ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉందన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ లక్ష్యంగా, కాషాయ జెండా ఎగురవేయడం ధ్యేయంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పునుగోటి పాపారావు, కొరటాల శివరామయ్య, కళ్ళెం వాసుదేవారెడ్డి, దుబ్బల శ్రీనివాస్, రాపర్తి ప్రసాద్, దూరిశెట్టి సంపత్, కటకం లోకేష్, చొప్పరి జయశ్రీ, పెద్దపెల్లి జితేందర్, కోలగాని శ్రీనివాస్, కచ్చు రవి, దూరిశెట్టి అనూష్, నరహరి లక్ష్మారెడ్డి, అవుదుర్తి శ్రీనివాస్, పాదం శివరాజ్, మడిశెట్టి సంతోష్, కరండ్ల రతన్, మంథని కిరణ్, మునిగంటి కుమార్, యువక్రాంతి, బండారు గాయత్రి, కేంచ శేఖర్, ఉప్పరపెల్లి శ్రీనివాస్, గుండారపు సంపత్, కొలిపాక అరవింద్, న్యాత ప్రవీణ్, మామిడి చైతన్య, జనపట్ల స్వామి, దాసరి రమణారెడ్డి, రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 50వేల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** రోజుకు 50వేల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ సూచించారు. శనివారం జిఎం ఛాంబర్‌లో ఓసిపి 3 ఓబి పనులు నిర్వహిస్తున్న గుత్తేదారులతో ఏరియా జిఎం ఎ.మనోహర్ సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో ఓసిపి 3 ఓబి పనులు నిర్వహిస్తున్న సుశీ ఇన్‌ఫ్రా, ఆర్‌విఆర్ సాయి ప్రణవ్ గుత్తే దారులు రోజుకు 50వేల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, వార్షిక లక్ష్యాలు సాధించే విధంగా, ప్రమాదరహితంగా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. సమావేశంలో పివో మోహన్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, గని మెనేజర్ డి.రమేష్, సుశీ ఇన్‌ఫ్రా, ఆర్‌విఆర్ సాయి ప్రణవ్ తదితరులున్నారు.

